నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 7 మే 2025 12 పేజీలు


# పేదవాడి ఫ్రిడ్జ్‌లకు భలే గిరాకీ.....!!

## - రంజన్ల, కుండల కొనుగోలుపై ప్రజల ఆసక్తి

**సూర్య, హుజురాబాద్**

వేసవి ఎండలు ముదురుతుండడంతో చల్లటి నీటితో దాహం తీర్చుకోనాలనుకునేవారు పేదవాడి ఫ్రిడ్జ్ భావించే రంజన్లకు, కుండలకు భలే గిరాకీ పెరిగింది. సహజంగా వేసవిలో చల్లటి నీరు తాగాలనుకునేవారు ఎక్కువ. ఆహారం లేకపోయినా పర్వాలేదు కానీ చల్లటి నీరు తాగడానికి ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు. బాగా డబ్బున్న వారు ఫ్రిడ్జిలు ఉపయోగిస్తున్న మధ్య తరగతి వారు, పేదవారు చల్లటి నీరు తాగడం కోసం రంజన్లను, కుండలను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. రంజన్లు ప్రత్యేకమైన మట్టితో తయారుచేస్తాడంతో దాంట్లో నీరు చల్లగా ఉంటుంది. తక్కువ నీటిని నిల్వ చేయడం కోసం మట్టి కుండలను కొనుగోలు చేస్తారు. రంజన్లలో ఆదిలా బాద్ ప్రాంతంలో తయారు చేసే రంజాన్లకు భలే గిరాకీ ఉంటుంది. కుండలలో ఇటీవల వివిధ రకాల డిజైన్లతో తయారైన కుండలు విక్రయిస్తు న్నారు. దీంతో ప్రజలు వివిధ డిజైన్లతో రంగురంగులు వేసిన



కుండలను కొనుగోలు చేసి చల్లటి నీరు తాగడానికి ఉపయోగిసు న్నారు. మండల కేంద్రాల్లో, ఇతర పట్టణాల్లో రంజన్ల కుండల దుకా ణలు పెట్టి పలువురు విక్రయిస్తు న్నారు. రంజాన్లకు 600 రూపాయలు, కుండలు 350 రూపాయలకు విక్రయిస్తున్నారు.



ఇటీవల కుండలకు కూడా నల్లాలు బిగించి విక్రయిస్తున్నారు. దాంతో సులభంగా నీటిని పట్టుకొని తాగడానికి అనుకూలంగా ఉంటుంది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మాత్రమే ఈ వ్యాపారం నడుస్తుంది. ఎక్కువగా సీజన్ వ్యాపారస్తులు వీటిని నిర్వహిస్తారు. రోడ్డు పక్కన, ఊరు అవతల గాని ఈ దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయిస్తుంటారు. మొత్తానికి మధ్య తరగతి పేదల చల్లటి నీటిని తాగడానికి ఉపయోగపడే పేదవాడి ఫ్రిడ్జ్ కు డిమాండ్ ఉందనడంలో సందేహం లేదు.

### వడ్ల పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే ఇస్తోంది కదా?

## మరి వడ్ల కొనడానికి ఎందుకింత జాప్యం చేస్తున్నారు?

- 20 రోజులైనా వడ్ల పైసలియ్యకపోతే రైతులెట్లా బతకాలే?
- రైతుల కంట కన్నీరు కనబడటం లేదా?...గుండె రోదన వినబడటం లేదా?
- ప్రశ్నించిన రైతులపై కేసులు పెడతారా?
- వడ్ల కొనుగోలులోనూ రాజకీయ జోక్యం ఎక్కువైంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య, గంభీరావుపేట** (వివరాలు 2లో)



### జాతీయ రహదారి

## సీ.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం
- కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సత్వరమే అందుబాటులోకి తీసుకొని రావాలి
- మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య మంథని** (వివరాలు 2లో)

వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు.



# కార్మికుల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న మహిళా సంఘాల చీరలకు సంబంధించి కార్మికులకు మెరుగైన వేతనం ఇవ్వాలని ప్రభుత్వం మీటరుకు రెండు రూపాయలు యజమానులకు పెంచిన కూడా సరియైన వేతనం ఇవ్వకుండా తగ్గించాలని చూస్తున్నా యజమానులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి కార్మిక సంఘాల నేతలు వినతిపత్రం ఇచ్చారు.అమృత శుక్ల కార్మిక భవనం వద్ద వార్పిన్ కార్మికుల జనరల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ పవర్లూమ్, వార్పిన్, వైపని, కార్మి



కులు15 రోజుల క్రితం మహిళా సంఘాల చీరలకు కూలి పెంచాలని సమ్మె చేసిన సందర్భంగా చేనేత శాఖ అధికారులు గత బతుకమ్మ చీరలకు ఏ విధంగా అయితే కూలి ఇచ్చామో అంతకంటే మెరుగైన వేతనం కార్మికులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి సమ్మె విరమించడం జరిగింది.వారు హామీ ఇచ్చిన ప్రకారంగా కార్మికుల కూలి పెంచడం కోసం మీటరుకు రెండు రూపాయల బట్ట ధర పెంచడం జరిగింది.32 రూపాయలు ఉన్నది 34 రూపాయలు పెంచడం జరిగింది. కార్మికుల కోసం రెండు రూపాయలు ప్రభుత్వం ఇచ్చిన కూడా కార్మికుల శ్రమకు తగ్గ వేతనం ఇచ్చేందుకు యజమానులు ముందుకు రావడం లేదన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, అధ్యక్షులు సిరిమల్ల సత్యం,ఉడుత రవి,మచ్చ వేణు,బుట్ల వెంకటేశం, దోమల రమేష్,ఐరన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల పైసలన్నీ మిత్తీతో సహా కేంద్రమే ఇస్తోంది కదా?

**- మరి వడ్ల కొనడానికి ఎందుకింత జాప్యం చేస్తున్నారు?**
**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**

"సంజయ్ సారూ....మా బాధలు చూడటానికి ఈడకొచ్చిర్రు. ఎన్నని చెప్పమంటరు. మా గోస వర్ణణాతీతం. అప్పు పుడతలేదు...రైతు అని చెబితే పిల్లనిస్తలేరు... 32 క్వింటాలు రావాల్సిన పంట దిగుబడి తగ్గింది... ఈసారి 20 క్వింటాలలోపే దిగుబడి వచ్చింది. అవైనా అమ్ముకుందామని ఈడకొస్తే కొనే దిక్కేలేదు. వానొస్తే భయమైతది. గాలొస్తే భయమైతది. వడ్లపై కప్పుదామంటే నిన్నటిదాకా టార్పాలిన్ కూడా ఇయ్య లేదు...క్వింటాలుకు 5 కిలోలు కోత పెడుతున్నారు. ఇగ మమ్ముల్ని ఆదుకునే దెవరు?" రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎదుట రైతులు గోడు వెళ్లబోసుకున్న తీరిది. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన బండి సంజయ్ మంగళ వారం ఐకేపీ సెంటర్ ను సందర్శించి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు సంజయ్ ను కలిసి తమ బాధలు చెప్పుకుంటూ వాపోయారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని తప్పుపట్టారు. వడ్ల పైసలన్ని కేంద్రమే చెల్లిస్తోందని, అయినా వడ్ల



కొనుగోలును త్వరగా పూర్తి చేయకుండా జాప్యం చేయడమేందని ప్రశ్నించారు. రైతుల కన్నీళ్లు కనబడతలేవా? వాళ్ల గుండె రోదన వినబడటం లేదా? అని మండిపడ్డారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో 500లకుపైగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 45 రోజులు దాటినా ఇంతవరకు పూర్తిస్థాయిలో వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ రెండు జిల్లాల్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనాల్సి ఉండగా ఇప్పటి వరకు సగం కూడా కొనలేదన్నారు. వడ్లను కొన్న తరువాత నెల రోజులైనా రైతుల ఖాతాల్లో పైసలు జమ చేయడం లేదని, ఇట్లయితే రైతులు బతికేదెలా? అని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలులోనూ రాజకీయం జోక్యం ఎక్కువైందన్నారు. ప్రశ్నించిన వాళ్లపై కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతుంటే "నాతో ఏమీ కాదు... నా దగ్గర పైసల్లేవ్"అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. "అయినా వడ్ల కొనుగోలు పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే చెల్లిస్తోంది. 10 ఏళ్లలో వడ్ల కొనుగోలు కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు చెల్లించింది. అయినా మీకు వచ్చిన ఇబ్బంది ఏంది? రైతులను ఎందుకు అరిగోస పెడుతున్నారు?"అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన వడ్లను కొనుగోలు చేయాలని, వెంట వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అట్లాగే అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన వడ్లతోసహా ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు ఉపశమనం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ నాయకులు రాజేందర్ రెడ్డి సత్యనారాయణ రాజిరెడ్డి విగ్నేష్ లతోపాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య మంథని**

వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవం తంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలంలోని వేంపాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, పుట్ట పాక గ్రామం, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారికి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి



పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొను గోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమా ణాలు రాగానే కొనుగోలు చేస్తు న్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు. మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి, రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఏ అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నూతన ఉత్తేజం నింపిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమం

**సూర్య బోయినపల్లి**



గ్రీన్ ఇండియా హరిత సేన ఆధ్వర్యంలో మొక్కలు నాటిన బూరుగుపల్లి రమేష్ వరలక్ష్మి కుమార్తె రక్షిత విద్యార్థులు నూతన ఉత్తేజం నింపిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమం మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన హరిత సేన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు మొక్కలు నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవ ర్గం తడగొండ గ్రామంలోని తమ ఇంటి ఆవరణలో సహచర స్నేహితులతో కలిసి మొక్కలు నాటిన శ్రీ లక్ష్మి ప్లైవుడ్ సంస్థ బూరుగుపల్లి రమేష్ వరలక్ష్మి కుమార్తె వర్షిణి,తమ స్నేహితులతో కలిసి మొక్కలు నటి పర్యావరణ పరి రక్షణ కోసం మీరు కూడా మీ యొక్క జన్మదినం సందర్భంగా మొక్కలు నాటలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మహేష్, రాజ్ వీర్, అవినాష్, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు భద్రత అవగాహన

**- ముఖ్యఅతిథిగా డివిజనల్ ఇంజనీర్ తిరుపతి**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం షా నగర్ గ్రామంలో గుండి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులకు భద్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ రూరల్ డివిజనల్ ఇంజనీర్ ఎం తిరుపతి విశేష అతిథిగా రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, రామడుగు, గంగాధర ఏఈలు, సబ్ ఇంజనీర్లు, విద్యుత్తు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాకిస్తానీలను బహిస్కరించాలని తహసీల్దార్‌కు వినతి

**సూర్య, చొప్పదండి**




జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన టెర్రరిస్టుల దాడిలో అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని, భారతదేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ నవీన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బత్తిని ప్రశాంత్,జిట్టా కుమార్,అర్ధవెల్లి శ్రీనివాస్,చల్లా అనూష్,గుర్రం సమర సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉన్న విద్యార్థులకు అండగా నిలుస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే

**- లండన్‌లో చదువుకోసం విద్యార్థినికి ప్రోత్సాహం**
**- ప్రజల ప్రశంశలు అందుకుంటున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థిని ప్రోత్సహించి తన గొప్పతనం చాటుకుంటూ ప్రజల ప్రశంశలు అందుకుంటున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వివరాల ప్రకారం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షి లండన్ వెళ్లడానికి అవసరమైన రూ.70 వేల విలువైన విమాన టికెట్ అందజేసి ఖండాంతరాలు దాటి చదువుకొని, భారత దేశానికి ఖ్యాతి తీసుకురావాలని సూచించారు.విద్యార్థులను ప్రోత్సహించి అండగా నిలవడంలోముందుంటారని మరోసారి నిరూపించుకున్నారు గ్రామానికి చెందిన గడ్డం శతాక్షికి లండన్‌లోని గ్రీన్ విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవడానికి తగిన దైర్యం నింపారు.టికెట్ అందజేసిన ఎమ్మెల్యేకు శతాక్షీ కృతజ్ఞతలు తెలిపారు.కాగా విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సహకారం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండల ప్రజలు అభినందించారు.

# ఘనంగా మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం

## - ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల శ్రీ శివలింగ సహిత మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, మడలేశ్వర స్వామి- సీతాలమ్మ కళ్యాణ మహోత్సవాన్ని స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం మడలేశ్వర స్వామికి డప్పు చప్పుల






మధ్య శివసత్తుల పూనకాలతో ఆటపాటలతో బోనాలను తీశారు. రాచర్ల రవిచంద్ర శర్మ, మోహనానంద నామాంకితులు, రాచర్ల రాజేశ్వర శర్మ నర్మాల గ్రామ పురోహితులు వేద పండితుల మంత్రోచ్చ రణ నడుమ శివలింగ సహిత మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, బలిహరణం ప్రతిష్టాంగ హోమం పూర్ణాహుతి షాద షోవా చార పూజ అలంకరణ శ్రీమడలేశ్వర- సీతాలమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బండి సంజయ్‌ను రజక సంఘం వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. మడలేశ్వర స్వామికి భక్తులు ఒడిబియ్యం కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మండల అధ్యక్షుడు గంట అశోక్ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ నర్మాల భూత్ అధ్యక్షుడు తొట్ల మల్లేష్ యాదవ్ నాయకులు రజక సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగల పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

## - సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పద్మశాలి కళ్యాణ మండపంలో,తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిరిసిల్ల,తంగళ్ళపల్లి, ముస్తాబాద్ బ్లాక్ ఒకటి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐసిసి అబ్జర్వర్లు ఫక్రుద్దీన్, చైతన్య కృష్ణారెడ్డి,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ దుష్ట దుహంకార పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ




రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు, రేవంత్ రెడ్డి పాదయాత్రతో ప్రజల్లో ధైర్యం వచ్చింది, బిఆర్ఎస్ పార్టీని ఢీకొనే నాయకుడువచ్చాడని రాష్ట్ర ప్రజలు నమ్మారు. ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది.పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న వారిని కాపాడుకుంటూనే,కొత్తవారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని,పార్టీ పునరేకికరణతో పార్టీ పునర్జీవం పోసుకుంటుందని,వ్యక్తిగత భేదాభిప్రాయాలకు పోకుండా పార్టీని బలోపేతం చేయాలని,ఇంటి దొంగల పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,మడుపు శ్రీదేవి, ఆడెపు చంద్రకళ,గడ్డం నరసయ్య,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాత అవగాహన కార్యక్రమం

**సూర్య బోయినపల్లి**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాత అవగాహన కార్యక్రమంను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల వారు వ్యవసాయ శాఖ వారి సహకారంతో మండలంలోని విలాసాగర్ గ్రామం రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. పి.మాధవి, డా. టి.అరుణ్ బాబు,అదనపు వ్యవసాయ సంచాలకులు రామారావు, మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి, సెస్ డైరెక్టర్ సుధాకర్, మండల ఉద్యానవన అధికారి లోకేష్. వ్యవసాయ



విస్తరణ అధికారిని రజిత పాల్గొని నీటి వినియోగం, పంటల మార్పిడి ,రసాయన ఎరువుల వాడకం,పర్యావరణ పరిరక్షణ అధితర అంశాలపై అవగాహన కల్పించారు.రైతుల సందేహాలను నివృత్తి చేసుకున్నారు.గ్రామ ప్రజలు, విద్యార్థులు కె. ప్రసన్న మరియు డి. ప్రవీణ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 6వ రోజున గ్రామంలో సేవ్ సాయిల్ (మట్టిని రక్షించు) అనే అంశంపై ప్రచారం చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరిస్తూ, మట్టి పరీక్ష చేయడానికి నమూనానీ ఎలా సేకరించాలో ఆదర్శ రైతు శ్రీనివాస్ రెడ్డి గారి పొలంలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులు తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ వేడుకను నృత్య రూపంలో ప్రదర్శించారు సమాజం లో పిల్లల పై జరిగే వేధింపులను నాటకం రూపంలో ప్రదర్శించారు.

## ఇచ్చిన మాట తప్పి చేతులెత్తేసిన కాంగ్రెస్

### - బండి సంజయ్

**సూర్య ఎల్లారెడ్డిపేట**

రాష్ట్ర ముఖ్యమంత్రి అమాయకంగా సింపతితో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏం లేదని, ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వవమేనని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు వెంటనే బుద్ధి చెప్తారని అన్నారు. ఇచ్చేది మొత్తం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదని తెలిపారు. మాయ మాటలు చెప్పి మాట ఇచ్చి చేతులెత్తేసిందని, ముర్కులకే మూరు?డు రేవంత్ రెడ్డి అని ఆయన ఎద్దేవా



చేశారు. కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల కాల వ్యవధిలో 12 లక్షల కోట్లు ఖర్చుపెట్టిందని అన్నారు. రైల్వే పనులు స్వతంత్రం వచ్చిన నాటి నుండి 2500 కిలోమీటర్లు పనులు మాత్ర మే జరిగాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పదివేల కిలోమీటర్లు రైల్వే రోడ్లు వేసినాము. సంవిధాన్ బుక్కు తీసుకొని రాహుల్ గాంధీ తెలంగాణకు రావాలి, సంవిధాన్ బుక్కు మీద ప్రమాణం చేసి రేవంత్ రెడ్డి మాట్లాడింది కరెక్టే అని చెప్పగలడా అని ప్రశ్నించారు. ఉగ్రవాదుల పట్ల, మావోయిస్టుల పట్ల ఉపేక్షించేది లేదని, గన్ను పట్టినోడితోటి శాంతి చర్చలు ఎలా జరుపుతారన్నారు.

## దేవసాని కృష్ణకు కేంద్రమంత్రి పరామర్శ

**సూర్య గంభీరావుపేట**

బిజెపి సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణను మంగళవారం గంభీరావుపేటలోని ఆయన నివాసంలో కేంద్ర హోం శాఖ సహాయ



మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. దేవసాని కృష్ణ తండ్రి దేవసాని జనార్దన్ ఇటీవల మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి బండి సంజయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్, నాయకులు పత్తి స్వామి రాజ్, లక్ష్మణ్, సత్యనారాయణలతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఏద్దు మృత్యువాత

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపల్లి గ్రామంలో కోమల పర్శరాములు అనే రైతుకు చెందిన సోమవారం రాత్రి పిడుగు పాటుకు ఏద్దు మృతి చెందింది.మరో ఏద్దు కు గాయాలపాలయ్యింది.నెల



రోజుల క్రితమే కొనుగోలు చేశానని, రూ.70 వేలవరకు నష్టపోయానని విలపిస్తూ తెలిపాడు.ఈదురు గాలులతో మామిడి పంటనెల రాలింది. దీంతో ఆ రైతు తీవ్రంగా నష్టపోవడం జరింగింది. ఆ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఆ రైతు కుటుంబ సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు కోరారు.

## గంజాయి కేసులో నిందితుడు అరెస్ట్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 15 గంజాయి కేసులలో నిందితులుగా ఉండి పరారీలో ఉన్న అహ్మద్(23) అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఈ మేరకు మం



గళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నిందితుడు అహ్మద్‌పై జిల్లా పరిధిలోని సిరిసిల్ల,ఎల్లారెడ్డిపేట,తంగళ్ళపల్లి,బోయినపల్లి,చందుర్తి పోలీస్ స్టేషన్ లలో 15 కేసులు నమోదయ్యాయని అన్నారు. పరారీలో ఉన్న నిందితున్ని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ చౌరస్తా వద్ద అరెస్ట్ చేసి విచారణ అనంతరం రిమాండ్‌కి తరలించడం జరిగిందని ఎస్పీ వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని,గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో ఎస్పీ తోపాటు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్,కానిస్టేబుల్ ఇంతియాజ్ ఉన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కేశంపల్లి బాలవ్వ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్



ఆకుల మురళి గౌడ్ సాయం చేసి ఔదార్యాన్ని చాటుకున్నాడు. మృతిరాలి కొడుకు బాబు పారిశుద్ధ కార్మికుడిగా పని చేస్తు కుటుంబాన్ని పోస్తున్నాడు. మృతురాలి కుటుంబ పరిస్థితి తెలుసుకొని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళి గౌడ్ తన వంతుగా 50 కిలోల బియ్యం వితరణ చేశారు.ఈ నిరుపేద కుటుంబానికి తమవంతుగా సాయం చేయాలని తెలిపారు. 8074738445 ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని కోరారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

బుధవారం 7 మే 2025



# మహిళలు బ్యాంక్ రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలి

**- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారిని అరుణ సవిత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళలు బ్యాంక్ రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగి వారి కుంటుంబాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారిని అరుణ సవిత అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ పట్టణ మహిళా సంఘం సభ్యులకు రుణ మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా సంఘం సభ్యులకు కలిపి 25 కోట్ల జంభో చెక్కు ప్రదానం చేస్తూ మహిళా సంఘం సభ్యులకు చెక్కులు పంపిణి చేశారు. ముఖ్య అతిధి గా వచ్చిన ఆమె మాట్లాడుతూ మహిళా




సంఘాలకు బ్యాంక్ రుణాలు ఇవ్వడం లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు వరుసలో ఉంటుందని అందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. మహిళలు పొందిన రుణాలను సకాలములో చెల్లించి మీ వ్యాపారాల అభివృద్ధికి తిరిగి బ్యాంక్ ఋణం పొందడానికి చెల్లింపులు దోహదపడగలదని తెలిపారు. నారిశక్తి కార్యక్రమం క్రింద వ్యక్తిగత రుణాలు పొందాలని కోరారు. తక్కువ సమయంలోనే 25 కోట్ల రుణాలు మంజూరి చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ లను, సహకరించిన అధికారులను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫ్ ఇండియా నిజామాబాదు ప్రాంతీయ అధికారిని అరుణ సవిత, ఎల్డిఎం రాంకుమార్, డిఆర్డిఏ పిడి రఘువరన్, ఏపిడి చరణ్ దాస్, మెప్మా ఎవో శ్రీనివాస్ గౌడ్, డిపిఎం మాణిక్య రెడ్డి, డిఎంసి సునీత, సెర్ప్ ఏపీఎంలు, సీసీలు, వివోఏలు, మెప్మా మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వాఖ్యలు ఆక్షేపనీయం

**- డీ టీ ఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని డీటీఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. నరేందర్ లు పేర్కొన్నారు. మంగళవారం రాంరెడ్డి, నరేందర్ లు జగిత్యాల లో మాట్లాడుతూ ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదన్నారు. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంచడం, 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందించి రిట్కైర్డ్ అయినప్పటికీ పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయమన్నారు. ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవేనని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయిందన్నారు. ఉద్యోగులను బెధిరించి ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఉద్యోగులు న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని, ప్రజల సంక్షేమానికి, హక్కులకై డిటిఎఫ్ పక్షాన నిలబడతామని రాంరెడ్డి, నరేందర్ లు స్పష్టం చేశారు.

## బుద్ధ పూర్ణిమ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రపంచ మానవాళికి చరిత్రలో గొప్ప ఆధ్యాత్మిక గురువు గౌతమ బుద్ధుని జన్మదినం వైశాఖ పౌర్ణమి బుద్ధ పూర్ణిమ ఉత్సవం ఈనెల 12వ తేదీన మెట్పల్లి పట్టణ కేంద్రంలో నవయాన్ బుద్ధిష్టు సొసైటీ మెట్పల్లి ,బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జరుగుతున్న సందర్భంగా బుద్ధ పూర్ణిమ కరపత్రం ను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగవాన్ బుద్ధ పూర్ణిమ జయంతి మహోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని అంబేద్కర్ సంఘాల నాయకులు బిసి ఎస్టీ సంఘాల నాయకులు మేధావులు దళిత బహుజన ఉద్యమకారులు కళాకారులు వివిధ సంఘాల మేధావులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దయ్య రఘువీర్ నవయాన్ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షుడు, ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్, దూడ తిరుపతి మహారాజ్, లక్పతి, అడ్వకేట్ బిరుదుల లక్ష్మన్, నరేందర్ ఎన్బిఎస్ అధ్యక్షులు, రెవెళ్ళి రవీందర్ బామ్ సెఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, పి రవీందర్ టీచర్ ,డి రాజయ్య,దుమాల రాజ్ కుమార్ మాజీ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, గుడికందుల మహేష్ అడ్వకేట్, నక్క రమేష్, దళిత సంఘాల నాయకులు గిరిధర్ , విష్ణు ,టి.మహేష్, డి.సతీష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం సింగరావుపేట్ గ్రామానికి చెందిన యువకుడు గాజర్ల రాకేష్ గత కొద్దీ రోజుల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతి చెందాడు.కాగా జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను స్వగృహం సింగరావుపేట్ లో పరామర్శించారు.వీరి వెంట నాయకులు మాజీ సర్పంచ్ రాము,పాక్స్ చైర్మన్ రాజలింగం,నాయకులు మొకిద్,రవి ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ మహిళా మావోయిస్టు

**- జీవనోపాది కోసం ప్రభుత్వం సాయం చేయాలని వినతి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



చత్తీస్గఢ్ రాష్ట్రం, కంకేర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియాలో మావోయిస్టు కార్యదర్శిగా విధులు నిర్వహించిన గాంబల్ అలియాస్ మమతా అలియాస్ వసంతక్క ఇటీవల మావోయిస్టు మార్గాన్ని విడిచిపెట్టి సామాన్య జీవితంలోకి తిరిగి వచ్చారు. స్వస్థలమైన కోరుట్లకు వచ్చి, జనజీవన స్రవంతిలో భాగమవాలని సంకల్పించడమేగాక, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావుని ఆశ్రయిం చారు.ఈ సందర్భంగా, వసంతక్క జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలిసి, జీవనోపాధి కోసం తగిన సహాయాన్ని అందించాలని, తన కుమార్తెకు విద్యా ప్రాతినిధ్యం ద్వారా తగిన ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధం గా, తనకు ఇందిరమ్మ ఇల్లు ద్వారా స్థిర నివాస సదుపాయం కల్పించాలని కూడా కోరారు.

**డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు**

## కల్పించాలని కమిషనర్ కు వినతిపత్రం

**జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని డబుల్ బెడ్ రూమ్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ స్పందనకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్య అలాగే ఉందని, రోడ్లు త్వరగా పూర్తి చేయాలని, స్ట్రీట్ లైట్ లేక రాత్రి బయటకు వెళ్లడానికి కాలని వాసులు భయపడుతున్నారని, వైకుంఠధామం కోసం స్థలం చూపెట్టాలని స్కూల్స్, బస్తీ దవాఖాన త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

## అంబారిపేటలో ముందస్తు బడిబాట

**సూర్య - కథలాపూర్**




మండలంలోని అంబారిపేట ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, యూత్ సాంఘాల ఆద్వర్యంలో మంగళ వారం ముందస్తు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు, అందుబాటులో మంచి విద్య, నిష్ణాతు లైన ఉపాద్యాయులు ఉన్నారని, ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపి అనవసమైన ఆర్థికభారం పెంచుకోవద్దని, అందరం ప్రభుత్వ పాఠశాలల లోనే పిల్లలను పంపిద్దామని తల్లితండ్రులను కోరారు.ఈబడిబాట కార్యక్ర మంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, సృజన, మాజీ సర్పంచులు గోపు శ్రీనివాస్, చీటి విద్యా సాగర్ రావు, మాజీ ఎంపీటీసీలు వేముల గంగరాజం,శ్రీ రాముల ప్రకాష్, ఎస్ ఎం సి మాజీ చైర్మన్ జవ్వాజి ఆదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి జవ్వాజి రవి, ఎ ఎ పి సి చైర్మన్ సులోచన, రౌతు మల్లేశం, కరిపే సత్య నారాయణ, యూత్ సభ్యులు దయ్య ప్రశాంత్, ఉపాద్యాయులు, సి ఆర్ పి లు, ఆంగన్ వాడి ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరుల ఉన్నారు.

## రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా కుర్మ మల్లారెడ్డి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు,కిసాన్ మోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుర్మ మల్లారెడ్డి ని రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నా రు.కాగా కుర్మ మల్లారెడ్డి బీజేపీ క్రియ శీల సభ్యులు గా కొనసాగుతూ మొదట ఎబివిపి,ఆర్.ఎస్.ఎస్,కిసాన్ మోర్చ విభాగాలలో చురుకుగా పాల్గొని,రాష్ట్ర కిసాన్ మోర్చ సభ్యులు గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు.రైతు సంఘాల పక్షాన ఉద్యమాల్లో పాల్గొని,హిందూ ధార్మిక సామాజిక కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొని పార్టీ నాయకులతో సమన్వయం తో పనిచేస్తూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేయడంతో పట్టణ అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా నియామకం అయిన మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,మాజీ అధ్యక్షులు మొరపల్లి సత్య నారాయణ రావు,ఎంపీ ధర్మపురి అరవింద్, నియోజక వర్గ ఇంచార్జీ భోగ శ్రావణి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణ మాజీ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,సీనియర్ నాయకులు,యువ మోర్చ,కిసాన్ మోర్చ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు.కాగా పట్టణ అధ్యక్షులుగా నియామకం అయిన మల్లారెడ్డి నీ పలువురు నాయకులు అభినందించారు.

## పంట నష్టం పరిహారం అందజేయాలి

**- భారతీయ కిసాన్ సంఘ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్యం కొనుగోలు బస్తాల తరలింపు వెను వెంటనే తరలించి పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏవో ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఇటీవల నష్టపోయిన వరి ఎకరాకి నలభై వేలు,మామిడి కి యాభై వేలు,నువ్వులకు ఇరవై వేలు,సజ్జలకు ఇరవై వేలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేపూరి భాస్కర్, సంఘటన మంత్రి మాదిరెడ్డి రాజారెడ్డి, రాగుల లింగారెడ్డి, కాసిడి లక్ష్మారెడ్డి,భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారం భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల నరసింహా రెడ్డి, ముద్దం గంగారెడ్డి, బుస మల్లేశ్, గడ్డం విజయ్ కుమార్, చంద్రశేఖర్, ప్రభాకర్, రవీందర్, అనిల్, ఆకుల గంగారెడ్డి, చల్ల సురేందర్, మల్లికార్జున్, మహిత్ కుమార్, కట్ట రవిరాజలింగం ఉన్నారు

# జాతీయ రహదారి సి.ఎస్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం
- కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సత్వరమే అందుబాటులోకి తీసుకొని రావాలి
- మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎస్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారికి సంబంధించి జరుగుతున్న సీ.ఎస్.జి పనులను వేగవంతం చేయాలని, మూడు రోజుల వ్యవధి



లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్‌లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎస్.జి పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, రామగిరి పి.తహసీల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి

**- తహసిల్దార్‌కు వినతి**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కార్డెన్ సర్చ్ నిర్వహించాలని మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణ కాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత



దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్ని రకాల వీసాలను రద్దు చేసిందని తెలిపారు. భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు పూర్తి అయిందని, కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా, అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే, పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని కోరారు. ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలి పీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనే వారు కూడా పాకిస్తాన్‌కి వెళ్ళిపోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్ వొళ్లే తిరుపతి, ఉప్పు కిరణ్, గుర్ల సతీష్, పడాల శ్రీధర్ మామిడి ఉమేష్, బొడ్డుపల్లి కుమార్, గాండ్ల రాజేశం, వేణు కుక్క అంజి, శివ సాయి తిరుపతి, మహేష్ కుమార్ సురేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో రేషన్ షాప్ ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ములకలపల్లి లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రేషన్



షాప్ ప్రారంభమైందని కాంగ్రెస్ నాయకులు తీగల రాజయ్య గౌడ్ తెలిపారు. కాగా ముల్కలపల్లి వాసులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జూలపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే వారు. దీంతో తీగల రాజయ్య తో పాటు ముల్కలపల్లి వాసులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ద్వారా జిల్లా పౌరసరఫరాల అధికారికి దృష్టికి మరియు తహసీల్దార్ వాసంతికి వెంటనే ములకలపల్లి లో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని సంబంధిత డీలర్ కు తెలియజేయడంతో మంగళవారం రోజున ముల్కలపల్లి వాసులకు రేషన్ బియ్యాన్ని గ్రామంలో లబ్ధిదారులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో బోలెపల్లి దశావతారం గౌడ్ గాజుల సతీష్ తాళ్లపల్లి శ్రీనివాస్ మోత్కూరి కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాగా తమ గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు, పెద్దపల్లి జిల్లా పావురా సరఫరాల అధికారి రాజేందర్‌కు, కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతిలకు తీగల రాజయ్యతో పాటు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎంపీడీఓకు వినతి

**- ముప్పిరితోటలో అనర్హులకు ఇందిరమ్మ గృహాలు**

**సూర్య ఎలిగేడు**

మండలంలోని ముప్పిరి తోట గ్రామంలో అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాని అర్హుడైన నాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని అదే గ్రామానికి చెందిన జల్లి రమేష్ మంగళ



వారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర్ రావు పిర్యాదు చేశారు. గ్రామంలో 24 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా కొందరు అనర్హులు ఉన్నారని వారిని ఎలా ఇందిరమ్మ కమిటీ ఎంపిక చేసిం దన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులని ప్రశ్నించా రు. రాష్ట్ర ప్రభుత్వం నిలువ నీడ లేని కడు నిరుపేదలకు మొదటి విధిత లో ఇందిర్మమ్మ ఇల్లు కు ఎంపిక చేయలని ఆదేశిస్తే గ్రామం రాజకీయ రంగు పులిమి అనర్హులను ఎంపిక చేయడం ఏమిటని అన్నారు. వెంటనే తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బాధితుడు రమేష్ ఆ పిర్యాదులో పేర్కొన్నారు.

## గ్రామీణ గొలుసు రోడ్లకు మహర్దశ

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

**సూర్య ఎలిగేడు**

ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు మహర్దశ వచ్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. ఎలి



గేడు మండలంలోని శివపల్లి గ్రామం నుండి నర్సయ్యపల్లి (ఎస్.సి. కాలనీ) వరకు సి.ఆర్.ఆర్ గ్రాంట్ 2024-25 ద్వారా రూ.2.40 కోట్ల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు నిర్మించడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయనీ, గొలుసు రోడ్లను గుర్తించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే శివపల్లి నుండి సుల్తాన్ పూర్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.ఈ రోడ్లు చెడిపోకుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల కొనుగోళ్ళు సాఫీగా జరుగుతున్నాయన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కాంట్రాక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిపని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం

**సూర్య మంథని రూరల్**

గ్రామాలలో జరుగు చున్న ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు



పూర్తిగా విఫలం చెందారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ విమర్శించారు. ఈరోజు మంథని మండలం కన్నాల గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలో పనులు చేస్తు న్నారని కనీస సౌకర్యాలైన మంచినీరు, నీడ సౌకర్యం కల్పించడం లేదని మెడికల్ కిట్లు అందుబాటులో లేవని వీటిని ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. అలాగే పని ముట్లు ఇవ్వాలని, కొలతలు తగ్గించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని, పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రాజయ్యతో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వరి ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వాహకులకు పెద్దపెల్లి జిల్లా ఏడిఏ శ్రీనాథ్ సూచించారు. అకాల వర్షాలు సంభవించే పరిస్థితులు ఉన్నందున



వరి ధాన్యం తడిసి రైతులు నష్టపోతారని త్వరితగతిన కాంటాలు పూర్తి చేసేందుకు హమాలీలు సహకరించాలని సూచించారు. శ్రీరాంపూర్ మార్కెట్ కార్యాలయంలో పలువురు నాయకులు ఏడిఏ శ్రీనాథ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాముడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు పొన్నమనేని దేవేందర్ రావు, బంగారు రమేష్, మాదాసి సతీష్, మొగిలి సదానందం, ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, నేదురు రమేష్, కొనుకటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తానీలను వెంటనే దేశం నుండి వెళ్లగొట్టాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించి భారత్ నుండి వారిని వెళ్లగొట్టాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల తాహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. భారతదేశంలో ఉంటున్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలోమండల తాహసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చిందని పర్యాటక వీసా, వ్యాపార వీసా అలాగే ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగిందని భారతదేశంలో ని పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని, కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా, అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మండల రెవెన్యూ అధికారి, పోలీస్ శాఖ గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరిగిందన్నారు. ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పుల కుమార్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్, బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు చీర్లంచ తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు పూరెల్ల దిలీప్, దాసరి కృష్ణ, కారుపాకల శంకర్, కొమ్ము రాజేందర్, మహేందర్, అజయ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాకిస్థాన్ జాతీయులు ను స్వంత దేశంకు పంపించాలి

**సూర్య ఎలిగేడు**



భారత దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులు ను తమ స్వంత దేశానికి వెళ్లి పోనీ పాకిస్థానీ వాళ్లని గుర్తించి వెంటనే పాకిస్థాన్ కు పంపించి వేయాలని ఎలిగేడు మండల బీ జే పీ నాయ కులు మండల రెవెన్యూ అధికారి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బీ జే పీ నాయకులు మాట్లాడుతూ పోలీసు శాఖ, రెవెన్యూ అధికారులు పాకిస్థానీ జాతీయులను సమన్వయం తో గుర్తించి భారత దేశం నుండి పంపించాలని బీ జే పీ నాయకులు అన్నారు. భారత దేశంలో ఉంటూ జై పాకిస్థాన్ అనే వాళ్లు ఉంటే వెంటనే పోవాలి అన్నారు. ఇలాంటి వాళ్లు ఉంటే భారత దేశానికి పెద్ద ప్రమాదం అన్నారు. ఈ కార్యక్రమంలో బీ జే పీ నాయకులు కలువల శ్రీనివాస్ రెడ్డి. అడ్డగుంట తిరుపతి గౌడ్, చంద్రకారి శ్రీనివాస్, బోగ రమేష్, కోడూరి శ్రీనివాస్, కట్ల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ
## మండల అధ్యక్షులుగా సాంబశివరావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కాసర్ల సాంబశివరావు ను తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో మండల ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా కాసర్ల సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి గా గరిడే అశోక్, ఉపాధ్యక్షులుగా పత్తి తిరుపతి రెడ్డి. జాయింట్ సెక్రెటరీ గా గొడుగు మల్లయ్య, కోశాధికారి గా జీడి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం కోసం సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మట్ట రాజయ్య, ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని కలిసిన నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కరీంనగర్ లో మంథని బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దళిత బంధుపై పలు అంశాలను వివరించారు. త్వరలోనే హైదరాబాద్ లో దళితబందు పై రాష్ట్ర వ్యాప్తంగా సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షుడు ఊట్ల శ్రీను, మంథని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత సోషల్ మీడియా ఇంచార్జ్ పోయిల తిరుపతి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కొయ్య కాలుకు అంటు కున్న మంటలు

**-బాస్మతి వరి ధాన్యం కుప్పలు ధ్వంసం**
**- సుమారు 50 వేల ఆస్తి నష్టం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ లో హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి రైతు కోసిన వరి పొలంలో కొయ్య కాలు అంటు పెట్టడం తో ప్రమా దం సంభవించి వరి ధాన్యం కుప్పలు కాలి ధ్వంసమయ్యాయి. మండల కేంద్రానికి చెందిన రైతు జంగా రాజయ్యకు చెందిన ఎకరం 10 గుంటల బాస్మతి వరి కుప్ప, అదేవిధంగా కొరకండ్ల శ్రీనివాస్ రెడ్డి కి చెందిన 28 గుంటల బాస్మతి వరి కుప్ప కాలిపోయి రైతులు పంట నష్టపోయారు. దీంతో రైతు జంగా రాజయ్య రూపాయలు 50,000, రైతు కొరకండ్ల శ్రీనివాస్ రెడ్డి 30,000 రూపాయలు నష్టపోయినట్లు రైతులు వాపోయారు. వరి కొయ్య కాలు కాలబెట్టడం వలన పక్కనే కోతకు వచ్చిన వరి పొలం ఉండగా చుట్టుపక్కల రైతులు వచ్చి మంటలను చల్లార్చారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. రైతులు వరి కొయ్య కాలు అంటు పెట్టడం వలన పక్కనే ఉన్న వరి పంటలకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు పేర్కొంటున్నారు.

## జేఎన్టీయూ కళాశాల పురోగతిపై షార్ట్ ఫిల్మ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ కళాశాల పురోగతిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంలో అన్ని బ్రాంచ్ లకు చెందిన విద్యార్థులు షార్ట్ ఫిల్మ్ రూపొందించారు. కళాశాల లైఫ్ స్టైల్ ఆఫ్-2025 రూపొందించిన డాక్యు మెంటర్ షార్ట్ ఫిలిం ను కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం ఆవిష్కరించడం జరిగింది. కళాశాల ప్రాంగణం లోని రెండు అకడమిక్ బ్లాకులు, లైబ్రరీ, రెండు హస్టల్స్, హస్టల్స్ లో విద్యార్థుల లైఫ్ స్టైల్, ఫెస్టోని ఈవెంట్స్, ల్యాబ్ లో ఉన్న పరికరాలు, కళాశాలలో ఉన్న గ్రీనరీ, క్రీడా మైదానాన్ని డ్రోన్ సహాయంతో తయారు చేశారు. విద్యార్థులు షార్ట్ ఫిలిం తీయడం పట్ల ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, పరిపాలనాధి కారి సుమన్, పిడి కృష్ణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇద్దరు అధికారులకు జిఎం లుగా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే ఇద్దరు అధికారులకు ఏజీఎం నుంచి జీఎం గా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఆర్జీ-3 ఎస్వోటు జిఎం గా ఉన్న గుంజపడుగు రఘుపతి ని కొత్తగూడెం కార్పొరేట్ జిఎం(హెచ్ ఆర్ డి) గా బదిలీ చేశారు. ఆయనకు జీఎం గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డి.వి.సుబ్రహ్మణ్యం కు జిఎం గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## విద్యుతాఘాతంతో 4 పాడి గేదెలు మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యపల్లెకు చెందిన పాడి గేదెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి. మంగళవారం ఉదయం గేదెలు మేత కోసంచిన్నాపూర్ గ్రామ శివారులోకి వెళ్లగా విద్యుత్ తీగలు తెగి కింద పడిపోవడంతో తీగలపై వెళ్తున్న చందయ్యపల్లెకు చెందిన బియ్యాల చంద్రయ్య, గాదె లచ్చయ్య, చల్ల లచ్చయ్య, చల్ల భూమక్కలకు సంబందిం చిన 4గేదెలు మృత్యువాతపడ్డాయని స్థానికులు తెలిపారు. పాడి గేదెలు మృతి చెందడం పట్ల రైతులు రోదిస్తున్నారు. విద్యుత్ శాఖ పక్షాన నష్ట పరిహారం ఇప్పించాలని భాదిత రైతులు కోరుతున్నారు. సంఘటనా స్థలాన్ని వెటర్నరీ అధికారులు తిరుపతి గౌడ్, ప్రశాంత్, విధ్యుత్ జూనియర్ లైన్ మెన్ గిరి, చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ లు సందర్శించారు.

## నిధుల మంజూరు కి మంత్రికి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్య క్షులు భద్రపు శంకర్ వినతి పత్రం అందజేశారు. తెనుగుపల్లె పల్లె చెరువు కట్టపై సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, రొంపికుంట గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, అలాగే గ్రామంలో ఇంకా మిగిలిన వీధుల్లో ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును వినతి పత్రం ద్వారా కోరినట్లు భద్రపు శంకర్ తెలిపారు. తన వినతి పట్ల మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి తమ ధ్యేయంగా పనిచేస్తాయని శ్రీధర్ బాబు అన్నారని పేర్కొన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చేది అంబలి మాత్రమే

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవిలో దాహార్తి ఆకలి తీర్చేది అంబలి మాత్రమే అని పిరమిడ్ సంస్థ నిర్వాహకులు గుండా శ్రీనివాస్ మచ్చ రాజేశం అన్నారు. మంగళ వారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాజ్ టెంట్ హౌస్ సమీపంలో అంబలి మరియు అరటి పండ్లను పంపిణీ చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కోలేటి సతీష్ ఆధ్వర్యంలో అంబలిని , మరియు జూలపల్లికి చెందిన పడాల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా క్రాస్ రోడ్ వద్ద గల బస్టాండ్ వద్ద ప్రయాణికులకు, బాటసారిలకు పంపిణీ చేశారు. వేసవిలో అంబలి దానం మహాదానమని పేర్కొన్నారు. అలాగే పుట్టినరోజు డబ్బులు వృధా చేయకుండా పేదలకు అన్నదానం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చినోజు సత్యం, తాళ్ల శంకర్, మంథని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద నీరు పోవడానికి మురికి కాలువ తవ్వకం

**-ఆర్ అండ్ ఆర్ సైట్ లో ఇబ్బందులు రాకుండా**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రత్నాపూర్, పన్నూర్ లో ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ సైట్ లో వరద నీరు పోవడానికి యాజమాన్యం మంగళవారం మురికి కాలువ తవ్వే పనులు ప్రారంభించింది. ఆర్ అండ్ ఆర్ సైట్ రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల మధ్య 5 గురు రైతుల వద్ద సుమారు 22 గుంటల భూమిని సేకరించి, రూ.88 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించారు. దీంతో 650 మీటర్ల పొడుగు తో 12 మీటర్ల అడ్డంతో మురికి కాలువ తవ్విస్తున్నారు. రామగిరి గుట్ట నుంచి, సి-2 క్వార్టర్ లు, రాంనగర్, రత్నాపూర్ నుండి వచ్చే వరద నీరు ఈ ఆర్ అండ్ ఆర్ సైట్ లో చేరి తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయి. ఈ క్రమంలో ప్రతి వర్షాకాలం 20 క్యూసెక్కుల నీరు చేరడంతో సిమెంట్ రోడ్లు, కాలనీ ప్రాంతమంతా బురదమయం అవుతుంది. దీంతో జిఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాలతో ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, భూసేకరణ అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్ లు ఈ ప్రాంతంలో జెసిబి తో మురికి కాలువ తవ్విస్తున్నారు.

# యువత పుస్తక పఠనం అలవర్చుకోవాలి

**- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

సూర్య రామడుగు

ప్రస్తుత సమాజంలోవిద్యార్థులు యువతరం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. రామడుగు మండలం వెదిర గ్రామం లోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి నేరెళ్ల శారద ప్రారంభించారు. అనంతరంఈ సందర్భంగా చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ జీవితాన్ని చక్కటి మార్గంలో నడిపేందుకు పుస్తకాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు మహిళలకు ఎటువంటి ఆపద వచ్చినా ఆదుకునేందుకు నేను ముందుంటానని హామీ ఇచ్చారు. తన సొంత మండలం గ్రామం వెదిరతోపాటు రామడుగు మండల అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పుస్తకాలు సమాజం పట్ల అవగాహనను జ్ఞానాన్ని



పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తక పఠనానికి ప్రత్యేక గదులు కేటాయిస్తున్నా మని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పుస్తక పఠనంతో నేటి యువతఅలవర్చుకుంటే చెడు దుష్పరిణామాలను దూరం చేయవచ్చని అన్నారు. నిత్యం పుస్తక పఠనంతో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.అనంతరం వెదిర గ్రామానికి చెందిన కోరుకొండ పల్లవి, ప్రణీతలు ఇంటర్ లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో వారిని సన్మానించారు. లైబ్రరీ ఏర్పాటు చేసిన కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈఓ వేణు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, ప్రధానోపాధ్యాయులు రాజమౌళి పాల్గొన్నారు.

**- కేరళ బాలికకు అభినందనలు**

తొమ్మిదవ తరగతి చదువుతున్న కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణ సతీష్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. అందరికీ పుస్తకాలు అందాలన్న ఆలోచనతో చిన్న వయసులోనే ఇప్పటికి వివిధ ప్రాంతాల్లో 21 లైబ్రరీలు ఏర్పాటు చేశారని, 22వ లైబ్రరీని వెదిర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత దోస్త్ ఆన్లైన్ సహాయ కేంద్రం ఏర్పాటు

సూర్య కరీంనగర్ టౌన్

ప్రభుత్వ మహిళా డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో చేరబోయే విద్యార్థుల సహాయార్థం ఉచిత ఆన్లైన్ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ ప్రో.డి.వరలక్ష్మి తెలిపారు. కళాశాలలో బీఎస్సీ లైఫ్ సైన్స్ లో వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవరసాయన శాస్త్రం, జీవ సాంకేతిక శాస్త్రం, అనువర్తక పోషక శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, బిఎస్సీ భౌతిక శాస్త్రంలో రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, గణన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్. బిఏలో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, ఉర్దూ మీడియం, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్లు అందిస్తు ంది. కరీంనగర్ జిల్లా చుట్టుపక్కల గల 8 జిల్లాల నుండి ప్రతి సంవత్సరం ఈ కళాశాలలో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కళాశాల ఆవరణలోనే బి.సి, ఎస్.సి, మైనారిటీ సంక్షేమ వసతి గృహము సౌకర్యం కలదు. కళాశాలలో అనుభవ జ్ఞులైన నెట్, సెట్, పీహెచ్డీ బోధన సిబ్బంది, డిజిటల్ తరగతి గదులు, అన్ని వసతులతో కూడిన ప్రయోగశాలలు, డిజిటల్



గ్రంథాలయ, సువిశాల ఆటస్థలం ఉందని, విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం 200 చెల్లించి, కళాశాలలో ఉచిత ఆన్లైన్ సౌకర్యం వినియోగించుకోవాలన్నారు. మొదటి విడత ఈనెల 21 వరకు చేసుకోవచ్చని, వెబ్ ఆప్షన్ ఈనెల 22 వరకు ఇచ్చుకోవచ్చని, మొదటి విడత సీట్లను 29న విడుదల చేస్తారని వివరించారు. కళాశాలలో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ అడ్మిషన్లకు, ఆన్లైన్‌కు సంబంధించి, ఏమైనా సందేహాలు ఉంటే కళాశాలలోని బాలను బ్రహ్మణ్యం, (9963599266)ని సంప్రదించాలని తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సూర్య - మానకొండూర్

మానకొండూర్ శివారులోని (గుట్టపై) స్వయంగా వెలసి భక్తులు కోరిన కోర్కెలను తీరుస్తూ ఆపద మొక్కులవాడుగా అందరికి ఇలవేల్పైన కలియుగ దైవం శ్రీ అలివేలుమంగా, ఆదిలక్ష్మి, సహిత శ్రీవేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి మొదలుకొని ఈనెల 16 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.7వ తేది బుధవారం రోజున మానకొండూర్ గ్రామ ఆలయం నుంచి శ్రీ వేంకటేశ్వరస్వామి వారు రథముపై గుట్ట గుడిలోకి ప్రవేశిస్తారు.గురువారం రోజున ఆరాధన, పుణ్యాహవాచనము, అంకురార్పణ, రక్షబంధనం, తీర్థప్రసాద వినియోగం, శ్రీ అలివేలు, పద్మావతి శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవము స్థాలీపాకము,హెూమము,శు



క్రవారం రోజున ఉదయం కుంకుమ పూజ, సాయంత్రం నుంచి మంగళవారం వరకు నిత్యహెూమములు,బలిహరణము, తీర్థ ప్రసాద వినియోగం, 12న సోమవారం రోజున శకటోత్సవము (బండ్లు తిరుగుట) 13న మంగళవారం రోజున ఆరాధన, పూర్ణాహుతి, (హెూమం సమాప్తం) బలిహరణం, తీర్థ ప్రసాద వినియోగం. 14న బుధవారం రోజున ఉదయం 4గం.లకు శ్రీస్వామి వారు రథారోహణ (రథంపై స్వామి వారు ఊరేగింపు మ.12గంలకు రథోత్సవము (రథం తిరుగుట) బలిహరణము, తీర్థప్రసాద వినియోగం. 15న గురువారం రోజున నాగబలి (పుష్పయాగం) బలిహరణము, గ్రామబలి తీర్థప్రసాద వినియోగం. 16న శుక్రవారం రోజున శ్రీస్వామి వారు మానకొండూర్ గ్రామ ఆలయం ప్రవేశం, సప్తవర్ణాలు ఏకాంత సేవ, తీర్థప్రసాద వినియోగం. ఉత్సవ పరిసమాప్తం.లోక కళ్యాణార్థం జరుగునటువంటి వివిధ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ధర్మకర్త కట్టకోజ్వల శ్రీనివాసాచారి, ఈవో అనిల్ కుమార్ తెలిపారు.

## సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం...

**- గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి పొన్నం**

సూర్య చిగురుమామిడి

మండలంలోని సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు కోరిన కోరికలు తీర్చే జిల్లాలోని పురాతన ఆలయం బ్రహ్మోత్సవాల గోడ పత్రికను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పొన్నం ప్రభాకర్ ను కలిసి ఆలయ నిర్వహణాధికారి రాజ్ కుమార్ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల గోడ పత్రికను మంత్రి పొన్నం ఆవిష్కరించారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులు విశేష సంఖ్యలో హాజరు కావాలని పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత, రాష్ట్ర



హుస్నాబాద్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ జీల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళతో తస్మా జాగ్రత్త

**- ఓటిపి పేరుతో డబ్బులు మాయజాలం**
**- రైతులు అప్రమత్తంగా ఉండాలన్న శిక్షణ ఎస్ఐ స్వాతి**

సూర్య గంగాధర



పంటలు చేతికి వచ్చి డబ్బులు అందే సమయంలో రైతులు సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని గంగాధర శిక్షణ ఎస్సై స్వాతి అన్నారు.గంగాధర గ్రామీణ బ్యాంకులో పోలీస్ విత్ బ్యాంకు పేరుతో సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యం అమ్ము కొని మార్కెట్ యజమానులకు ఓటీపీ చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఇదే తరుణంగా భావించిన సైబర్ నేరగాళ్ళు ఓటీపీ పేరుతో డబ్బులు వేస్తాం అంటూ మోసాలకు పాల్పడుతున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. తాము మార్కెట్ నుండి ఫోన్ చేస్తున్నామని ఓటిపిలు చెప్పమని సైబర్ నేరంతో మోసం చేస్తారని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు మేనేజర్ నరేష్ మాట్లాడుతూ రాజీవ్ యువవికాసం పథకం పేరుతో సిబిల్ స్కోర్ ఎంక్వైరి అంటూ ఖాతాదారులకు ఫోన్ చేసి సైబర్ నేరాలకు పాల్పడే ప్రమాదం ఉన్నందున ప్రజలు, యువకులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు పోలీస్ సిబ్బంది, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సూర్య, హుజురాబాద్

పంట కోతకు వచ్చిన సమయంలో కురుస్తున్న అకాల వర్షాలు ఈదురు గాలులతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన తీవ్ర గాలి దుమారానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. చేతికి వచ్చిన పంట గాలి దుమారానికి నేల కొరిగి తీవ్ర నష్టాన్ని కలిగించిందని, కళ్ళాల్లో ఉన్న ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయి పోయిందని, మామిడి కాయలు రాలిపోయి అన్నదాతల ఆక్రందనలతో తీవ్రంగా మనోవేదనకు గురి చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి వ్యవసాయ అధికారులను, రెవెన్యూ అధికారులను క్షేత్ర స్థాయికి దింపి పంట నష్టం వివరాలను సేకరించి గ్రామాన్ని యూనిట్‌గా పరిగణించి 48 గంటల్లో నష్టపోయిన రైతులకు నష్టరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నగరంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలను బహిష్కరించాలి

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలను గుర్తించి వెంటనే వారిని పాకిస్థాన్కు పంపించేట్లు తగిన చర్యలు తీసుకోవాలని, వారికి సహకరిస్తున్న వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో అర్బన్ తహసిల్దార్ నరేందర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ఎన్నం ప్రకాష్, బండ రమణారెడ్డి, శానగొండ శ్రీనివాస్, మామిడి రమేష్, ఈరెడ్డి తిరుమల్ రెడ్డి, వంగల రవి గోపాల్, వరాల దేవేందర్, బొంగోని పరుశురాం, అబ్బిడిడి మాధవ రెడ్డి, కొంగల రాజిరెడ్డి, కర్ర ప్రభాకర్ రెడ్డి,శీతల రమేష్ చంద్ర, ఒదేలు చందర్ పాల్గొన్నారు.

## నేడు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి గురు పూజ మహోత్సవం

సూర్య, చొప్పదండి



శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332 వ ఆరాధన గురుపూజ మహోత్సవము వైశాఖ శుద్ధ దశమి బుధవారం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని శ్రీ హరి హర క్షేత్ర ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7:30 గంటలకు పంచ అమృతాలతో శ్రీమాతా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ రమా సత్యనారాయణ స్వామి, శ్రీ భక్త ఆంజనేయ స్వాములకు అభిషేకము జరుగుతుందని తెలిపారు.ఉదయం 9 గంటలకు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి గురుపూజ, 10:00 నుండి హెూమములు జరుగుతాయని తెలిపారు.మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషముల నుండి అన్న ప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు.ఈ మహోత్సవం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీశ్రీశ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరం సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

- లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి
- రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న సి.ఎస్, డి.జి.పి, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశం

**సూర్య మంథని**

మంథని నియోజకవర్గం, భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే అంతర్వాహిని సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి (మిథునరాశి)లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్య స్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల



ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని, అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు. ఈ పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రీయాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్ల ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపాలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు

**- పీఠాధిపతులతో పవిత్ర పుష్కర స్నానం**

సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయశాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకట రావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల ఉన్నతాధికారులు,ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన 22 చెక్కులను నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేదల ఆరో






గ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా కృషి చేస్తుందన్నారు. మండల కేంద్రంలో 7 లక్షలపై చిలుకు రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎల్‌వోసిల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కోటి 43లక్షలతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో 108 అంబులెన్స్‌ను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ భూమిలో నివాసం ఉండి యాజమాన్య హక్కులు లేని వారికి రానున్న రోజుల్లో వారికి హక్కులు కల్పిస్తామని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. మొదటి దశలో ఇళ్లులోని వారికి రెండవ దశలో ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రైతులకు పండించిన చివరి గంజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీఓ నటరాజ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎఓ ప్రయదర్శిణి, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొమురె శంకర్,తూ జలపతి, గండి నారాయణ, సూర యాదయ్య, దాసరి గంగారాజం, మాడిశెట్టి అభిలాష్, గంగాధర్, ఎర్రం రాజలింగం, లచ్చిరెడ్డి, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మిస్తున్న పల్లె దావాఖానాను, 15 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. తాళ్ళ ధర్మారం గ్రామంలో 20లక్షలతో పల్లె దవాఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. బీర్పూర్ మండలం నూతన గ్రామ పంచాయతీ గోందుగూడెం ఆదివాసి (మంగేల) గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంగేల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి, 20 లక్షలతో



వేసిన సీసీ రోడ్డు ను పరిశీలించి, శ్రీ రామలింగేశ్వర ఆలయం పునః నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. చిత్రవేణి గూడెంలో నిర్మిస్తున్న 40 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ముచ్చటించి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ఆరా తీయగా మొదటి విడతలో 1 లక్ష రూపాయలు మంజూరైన 10 మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యే కి,ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్లు ముప్పాళ రాంచందర్ రావు, మందాటి సాగర్, ఎంపీడీఓ లచ్చాలు, ఎమ్మార్వో ముంతాజ్‌ఉద్దీన్,డిప్యూటీ డీ ఎం హెచ్ వో శ్రీనివాస్,డీ ఈ మిలింద్,మాజి వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మన్ రావు,మహంకాళి రాజన్న, నారపాక రమేష్, మాజి సర్పంచులు నల్ల మహిపాల్ రెడ్డి,పర్వతం రమేష్,చిక్రం మారుతి, మేసు యేసు దాసు,చుంచు శారద నరేందర్,రిక్కల ప్రభాకర్, బందేల మరియ రాజేశం,ఎలాగందుల అశోక్,అజ్మీర ప్రభాకర్,బోడ సాగర్, బనుక శంకర్,ఎడ్ల సుషిన్ నాయకులు మహేందర్ రావు, జక్కినపెల్లి శ్రీనివాస్ రావు,శీలం రమేష్,అడేపు రవి కుమార్,గాజర్ల రాంచందర్ గౌడ్,రామకిస్టు గంగాధర్,జక్కుల చంద్రయ్య,ఎలమట్ల హరీష్, మెందు హరీష్, ఎనగందుల శ్రీనివాస్,పుర్క రాంచందర్, చిక్రం భీమ్ రావు,శీలం రవి, నూర వినోద్, పోలస వినోద్ కుమార్,గణేష్,దండికె తిరుపతి, పెంద్రం జలపతి, బర్ల రాజు, గణేష్,పర్వతం రాజన్న,బర్ల పెద్ద రాజేశం పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఐ.ఆర్. ఎస్ రంజిత్

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజ రాజేశ్వర స్వామిని రంజిత్ ఐ.ఆర్.ఎస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. కోడె మొక్కు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ కండువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.



## మట్టి టిప్పర్ ఢీకొని తీవ్ర గాయాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం రంగాపూర్ - సబ్బితం గ్రామాల మధ్య మంథని రోడ్డుపై ద్విచక్ర వాహనదారుడిని మట్టి టిప్పర్ మంగళవారం ఢీకొట్టింది. ప్రైవేట్ కంపెనీలో పని చేసే రంగంపల్లికి చెందిన తుమ్మల విల్సన్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా దేవునిపల్లి ప్రాంతం నుండి ఇటుక బట్టికి మట్టిని తరలించే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి ఢీకొట్టాడని బాధితుడు తెలిపాడు. ద్విచక్ర వాహనం లారీ రెండు టైర్లకింద పడడంతో విల్సన్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కమాన్ పూర్ 108 ద్వారా సిబ్బంది హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈవో శ్రవణ్ కుమార్**

**సూర్య బోయినపల్లి**


తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో రాణించాలని బోయినపల్లి మండల విద్యాధికారి యం.శ్ర వణ్ కుమార్ కోరారు.మంగళవారం మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వివిధ గేమ్స్ శిబిరాన్ని ఎంఈఓతో పాటు పాఠశాల హెచ్ ఎం బొలగం శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం శ్రవణ్ కుమార్, శ్రీనివాసులు మాట్లా డుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత యువతను అన్ని రంగాలలో మేలుకొలుపేందుకు ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేసిందని, ఈ నెల 6 నుండి 20 వరకు కొనసాగుతాయని,ఈ శిబిరాలు తెలంగాణ పాటతో ప్రారంభమై జాతీయగీతంతో ప్రతిరోజు ముగుస్తుందన్నారు. ఈ శిబిరాల్లో శిక్షణను ఇచ్చేందుకు వాలింటరిలను ప్రభుత్వం ఏర్పాటు చేసి గౌరవ వేతనం అందజేస్తుందని, ఇలాంటి అవకాశాలను గ్రామీణ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్, హెచ్ హెచ్ ఎం సిహెచ్.మల్లేశం, ఆంగ్లం ఉపాధ్యాయులు కట్ట వెంకట హనుమాన్,వ్యాయామ ఉపాధ్యాయుడు పంతం ప్రభాకర్‌తో పాటు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక డంపింగ్ పట్టివేత

**సూర్య గంగాధర**

గంగాధర మండలం ఆచంపల్లి కృష్ణానగర్ గ్రామ శివారులో సుమారు 12 ట్రాక్టర్ల ఇసుక డంపు ను మంగళవారం గుర్తించినట్లు గంగాధర ఎస్ హెచ్ ఓ స్వాతి తెలిపారు. గంగాధర ఏమార్వోకు అప్పగించిన్నట్లు తెలిపారు.



# ఆక్రమ పాకిస్థానీ లను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషిస్తుంది

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**

**సూర్య రామడుగు**

భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో అక్రమంగా నివసిస్తున్న నిషేధిత పాకిస్తానీ లను వెంటనే దేశం విడిచి పంపేల చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ నిర్ణీత సమయం ఇచ్చిన కూడా పాకిస్థానీ దేశస్తులు భారత దేశంలో అక్రమంగా ఉంటున్నారని తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు. వెంటనే వారిని గుర్తించి దేశం విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర



ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దేశ భద్రత ని దృష్టిలో పెట్టుకొని వారి జాబితా తయారు చేసి బహిష్కరించాలని కోరారు. లేని పక్షంలో బీజేపీ నాయకులే గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు కారుపాకాల అంజిబాబు, అంబటి నర్సింగ రావు, కళ్లెం శివ, బద్ధం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, మండల obc మోర్చా అధ్యక్షులు బొమ్మకంటి భాస్కర్ చారి, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల కార్యదర్శి సిరిమల్ల మదన్ మోహన్, బూత్ కమిటీ అధ్యక్షులు రాగం కనకయ్య, ఉత్తేమ్ కనుకరాజ్, వేముల శ్రీనివాస్, నాగి లచ్చయ్య, మంద రాజశేఖర్, కత్తి సాయి, వడ్లూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

# పాత ఇంటినెంబర్ పై ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని తొలగించాలి

**సూర్య మంథని**

మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన కుడుదల పోచయ్య ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఇంటిని వెంటనే తొలగించాలని ఖాన్ సాయి పేట గ్రామస్తుడు కుడుదుల రాజయ్య జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం ఆయన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజయ్యకు గ్రామంలో పాత ఇంటి నెంబర్ 1-94 పై పాత ఇల్లు ఉండేదని గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇదే ఇంటి నెంబర్ పై ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించారని ఆయన కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటికి హద్దులు వేరుగా ఉన్నాయని, పాత ఇల్లు 1-94 హద్దులు వేరు




అని ఆయన వివరించారు. పాత ఇంటి హద్దులు, నూతనంగా నిర్మించిన ఇంటి హద్దులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని ఆయన తెలిపారు. పాత ఇంటి హద్దులకు ఉత్తరం వైపు గొడుగుల పోచయ్య ఖాళీ స్థలం, దక్షిణం వైపు సిసి రోడ్డు, పడమర వైపు భీముని శంకరయ్య ఇల్లు, తూర్పు వైపు సిసి రోడ్డు ఉండగా కొత్త ఇంటి హద్దులుగా తూర్పు వైపు తాళ్ల గోపాల్ ఖాళీ స్థలం, పడమర వైపు లింగాలపల్లి రాజేశ్వరరావు ఇల్లు, ఉత్తరం వైపు పేరాల విమల కాలి స్థలం, దక్షిణం వైపు గ్రామపంచాయతీ సిసి రోడ్ గా తప్పుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చేయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. సాక్షాలతో సహా ఈ విషయమై ఫిర్యాదు చేయగా మంథని డి ఎల్ పి ఓ ఈనెల 2న పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాంగ్మూలం సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమును ప్రత్యేకమైనదిగా భావించి జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించనున్నట్లు డిఎల్ పిఓ తెలిపారన్నారు. ఈ విషయమై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని విచారణ జరిపి తొలగించాలని, ఈ భూమిపై ఎలాంటి హక్కులు లేకున్నా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు.

## దేశవ్యాప్త సమ్మె పోస్టర్లు విడుదల

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఈ నెల 20వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో రామగిరి మండలంలోని ఆశా వర్కర్ లు పాల్గొనాలని రామగిరి పీహెచ్ సి, ఆశావర్కర్లు మెడికల్ ఆఫీసర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి .జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం వల్ల కార్మిక వర్గం పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులు కోల్పోతారని, ఆశావర్కర్ల కు నష్టం జరుగుతుందని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ హెల్త్ మిషన్ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, పీఎఫ్ ,ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని జరిగే ఈ సమ్మెలో ఆశావర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే.స్వప్న, కే.రాజేశ్వరి, పి.సంధ్యారాణి, కే.సుమలత, తులసి, విజయ, స్వర్ణలత, శారద, స్వప్న, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 20న టిబిజికెఎస్ ఆధ్వర్యంలో టోకెన్ సమ్మె

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఈ నెల 20వ తేదీన టిబిజికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన బొగ్గు బ్లాక్ లను వేలం లేకుండా సింగరేణి కి అందచేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, సంస్థలో ప్రైవేటీకరణ ను రద్దు చేయాలని, విజిలెన్స్ ద్వారా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలని, మారుపేర్లు గల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఇన్కమ్ టాక్స్ పెర్క్స్ పై ఆంక్షలను ఎత్తివేయాలని, తదితర సమస్యలను పరిష్కారం కొరకు టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఉద్యోగులందరు టోకెన్ సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పాకిస్తాన్ పౌరులను వెంటనే దేశం నుండి వెళ్లగొట్టాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ పౌరులపై కార్డన్ సెర్చ్ నిర్వహించి భారత్ నుండి వారిని వెళ్లగొట్టాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల తాహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. భారతదేశంలో ఉంటున్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలోమండల తాహసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చిందని పర్యాటక వీసా, వ్యాపార వీసా అలాగే ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగిందని భారతదేశంలో ని పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని, కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒక వేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతం లో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మండల రెవెన్యూ అధికారి, పోలీస్ శాఖ గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరిగిందన్నారు. ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పుల కుమార్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్, బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు చీర్లంచ తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు పూరెల్ల దిలీప్, దాసరి కృష్ణ, కారుపాకల శంకర్, కొమ్ము రాజేందర్, మహేందర్, అజయ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకృష్ణ కళాశాలలో అలరించిన ఫేర్వెల్ ఉత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బిఎస్సి, బికామ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులచే ఫెర్వెల్ ఫిస్ట పేరిట మంగళ వారం నిర్వహించిన వీడ్కోలు ఉత్సవాలు అంబరాన్ని అంటినాయి. కార్యక్రమంలో భాగంగా తొలుత విద్యార్థులకు స్నాతకోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నారు. కళాశాల కరెస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ఫేర్వెల్ కేవలం ఒక కోర్స్ కు సంబంధించినది మాత్రమే అని, ప్రతి విద్యార్థి నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే అవకాశాలను అందిపుచ్చు కుంటాడని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని తగిన సాధన చేస్తే భవిష్యత్తులో మంచి స్థానాల్లో స్థిరపడతారని పేర్కొన్నారు. విద్యార్థులు టీ షర్టుపై తమ తోటి విద్యార్థుల, అధ్యాపకుల ఆటోగ్రాఫ్ లు తీసుకుంటూ ఆనందోత్సాహాలతో సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పై మాజీ ఉప సర్పంచ్ కర్రతో దాడి

**- పరామర్శించిన ఎమ్మెల్యే**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండల సీనియర్ నాయకులు గుట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ దమ్మని బాల ముకుందంపై ఇదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ముద్దాసాని గంగాధర్ పాత కక్షల నేపథ్యంలో మంగళవారం కర్రతో దాడికి పాల్పడ్డాడు. బాధితుని ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు. బాధితుడు జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించి, దాడికి గల కారణాలు తెలుసుకొని, ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి షాకీర్ ఘన సన్మానం

**సూర్య మెట్‌పల్లి:-**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి నూతనంగా ఎన్నికైన టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, కోశాధికారి ఎస్.కె మక్సుద్, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు, మహమ్మద్ అఫ్రోజ్ , పోనుగాని మహేందర్, భాషెట్టి హరీశ్, ముత్యాల రమేశ్, సిరికొండ విజయసాగర్ లను ఘనంగా సన్మానించారు.

## ప్రాణం పోతేగాని పట్టించుకోరా

**- బ్రిడ్జిపై తేలిన ఇనుప చువ్వలు**

**సూర్య మల్లాపూర్**



నిత్యం రద్దీగా వుండే మెట్‌పల్లి నుండి ఖానాపూర్, నిర్మల్ వెళ్లే ప్రధాన రోడ్డును అధికారులు గాలికి వదిలేశారని ప్రాణం పోతేగాని పట్టించుకోరా అంటూ వాహనదారులు, మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మొగిలిపేట్ మల్లెంపంపు వంతెనపై సిమెంట్‌బెడ్డు తొలగిపోయి ఇనుప చువ్వలు తేలి నెలలు గడుస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో వాహనదారులు స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం నరకప్రాయంగా వుందని తెలియని వాహనదారులు ఏమాత్రం ఏమరుపాటును ప్రదర్శించినా తేలిన ఇనుపచువ్వలు గుచ్చి ప్రాణాపాయం వాటిల్లే పరిస్థితి లేకపోలేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి బ్రిడ్జిపై మరమ్మతులు చేసి సిమెంట్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

**- సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి:మండలంలో వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలోని సుందరగిరి, గాగిరెడ్డిపల్లి గ్రామాలలో చెన్నవేణి మల్లయ్య అనే రైతు మామిడి తోటను,ఇందుర్తి గ్రామంలో చింతపూల నరేందర్ 15ఎకరాల వరి పంటను, సుందరగిరి లోని గంగు కుమార్ కు చెందిన ఇంటి రేకుల షెడ్డు కూలిపోయిన దాన్ని సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండలంలో ఈదురుగాలు,వడగండ్ల వానల వల్ల రైతుల పంటలు,తోటల పండ్లు,కాయలు నేలకొరిగి పోవడం మూలంగా అపారమైన నష్టం వాటిల్లిందని,ఎంతో కష్టపడి రైతులు పంటలను కాపాడుకుంటే అకాల వర్షం కురిసి అనేక మంది రైతులకు పంటల నష్టం కలిగిందనీ,వరి ధాన్యం



తూకం వేసి తరలించడంలో సెంటర్ నిర్వాకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, యుద్ధ ప్రాతిపదికన తరలించాలని చెప్పారు.ఈదురు గాలులకు మామిడి తోటలకు ఉన్న కాయలు,పండ్లు నేల రాలయని దానివల్ల కూడా చాలా మంది రైతులు నష్టపోయారని,రాలిన కాయలు,పండ్లు అమ్మితే సరైన ధర లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న మామిడి తోటలకు,మొక్కజొన్న కు,తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు, వ్యవసాయ అధికారులచే పంటలను,మామిడి తోటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఎకరా మామిడి తోటకు 50వేలు,మొక్కజొన్న పంటకు 40వేలు వడ్లకు తగిన నష్టపరిహారం అందించాలని లక్ష్మారెడ్డి కోరారు.పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి గోలీ బాపు రెడ్డి, సుందరగిరి, గాగిరెడ్డి పల్లె గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు,మంద ఎల్లయ్య, మాజీ కార్యదర్శి తాళ్ళపెల్లి చంద్రయ్య,గందె కొమురయ్య,బుర్ర రాజయ్య గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కులగణన త్వరితగతిన చేపట్టాలి

**- బిసి సాధికారత సంఘం నేత పొలాస నరేందర్**

**సూర్య, వేములవాడ:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేతో పాటుగా,42 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ గారి ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ ఆమోదం కొరకు పంపిన బీసీ రిజర్వేషన్లతో పాటుగా ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన సర్వే పారదర్శకం కాదని ,అశాస్త్రీయమని,చట్టబద్ధత లభించదని ,రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని , కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా చేసిన కులగణన సర్వే, బీసీ రిజర్వేషన్ల బిల్లులు చెల్లవని ,కేంద్ర ప్రభుత్వంలో ఉన్న నేతలు బాహాటంగా పత్రికల ద్వార ప్రకటనలు చేస్తుండడంతో బీసీ వర్గాలు ఆవేదన చెందుతున్నారనిఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి సాధికారత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.కులగణన అధికారం రాష్ట్రానికి ఉందా? ఉంటే కేంద్రం అడ్డు దేనికి? అధికారం లేకుంటే కులగణన ఖర్చులు వృధాయేనా? రిజర్వేషన్ల బిల్లులు బుట్ట ధాకలేనా అని ప్రశ్నించారు.కులగణన సర్వే, రిజర్వేషన్ల తీర్మానం ఆశాస్త్రీయమని కంద్రం వెల్లడితో, మేళ్ళీ కులగణన, రిజర్వేషన్ల నిర్ణయం , స్థానిక ఎన్నికలు జరిగేదెప్పుడని అన్నారు.

అసెంబ్లీతో పాటుగా గవర్నర్ ఆమోదంతో పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులను తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి ఆమోదించి స్థానిక ఎన్నికలు జరుపాలన్నారు. కులగణన సర్వే చేసే అధికారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉభయ సభల్లో తీర్మానం చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా,ఉంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇన్ని అడ్డంకులను కల్పించుచుండేనని నరేందర్ అన్నారు.ఒక వేల సమగ్ర కుటుంబ కులగణన సర్వే చేసే అధికారం,ఉభయ సభల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లుల తీర్మానం చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేకుంటే , కులగణన సర్వేకు ఖర్చు చేసిన నిధులు వృదాయేనా ,ఉభయ సభల్లో బీసీ రిజర్వేషన్ల తీర్మానం బిల్లులు బుట్టదాకలేనా అని పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా,రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన, బీసీ రిజర్వేషన్ల బిల్లులను కేంద్రం తిరస్కరిస్తే,కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు అధికారికంగా కూలగణన చెపట్టుతుంది,ఎప్పుడు బీసీ రిజర్వేషన్లు కారారు చేసి చట్టబద్ధంగా,శాస్త్రీయంగా,సంపూర్ణంగా అమలు చేస్తుంది,ఎప్పుడు కొత్త బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించబడునన్న



విషయాలు ప్రశ్నార్థకమే నని నరేందర్ అన్నారు.ఇవన్నీ చట్టబద్ధంగా జరిగేంతవరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించర, ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామా ల అభివృద్ధికి కేంద్ర నిధులు ఇవ్వర, అప్పటి వరకు గ్రామాల అభివృద్ధి కుంటు పడాల్సిందే నా అని నరేందర్ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు.. రాష్ట్ర అభివృద్ధికి, దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టు కొమ్మలని,రోజు రోజుకూ కనుమరుగవుతున్న గ్రామాల ప్రజలు మౌలిక సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేను మరియు రాష్ట్ర ఉభయ సభల్లో తీర్మానం చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులను తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధంగా , శాస్త్రీయంగా, సంపూర్ణంగా ఆమోదం తెలిపి ,వెంటనే 42 శాతం నూతన బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని,కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదల చేయాలని, కేంద్రం కులగణన నిర్ణయానికి మరొకమారు హర్షం ప్రకటిస్తూ,త్వరగా జనగణనతో పాటుగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.

# బుద్ధ గాయ చారిత్రాత్మక ఉద్యమంలో ఉద్యమంలో పాల్గొనండి

**- ఉప్పులేటి నరేష్ బీం ఆర్మీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు**

**సూర్య కొత్తపల్లి**


బుద్ధ గయ చరిత్రత్మక ఉద్యమంలో భాగస్వామ్యంకై పిలుపునిచ్చిన భీమ్ ఆర్మీ జాతీయ అధ్యక్షులు వినయ్ రతన్ సింగ్ కి మద్దతుగా భారతదేశంలో ఉన్న వివిధ మతాలపై బౌద్ధం సిక్కు జైనులపై మరియు దళితులపై జరుగుతున్న జరుగుతున్న ఆకృత్యాలను అరాచకాలను నిర్మూలించడం కోసం భీమ్ ఆర్మీ జాతీయ అధ్యక్షుడు వినయ్ రతన్ సింగ్ గారు ఈనెల 6 నుండి ఆత్మగౌరవ సంకల్పంతో చరిత్రత్మక పాదయాత్ర చేయడం జరుగుతుంది అని తెలిపారు .భీమ్ ఆర్మీ గౌరవ జాతి అధ్యక్షులు



వినయ్ రతన్ సింగ్ గారు చేపట్టబోయే పాదయాత్రకు మద్దతుగా తెలంగాణలో కరీంనగర్ జిల్లాలో ఉన్న భీమ్ ఆర్మీ మరియు బౌద్ధులు వారికి మద్దతుగా ఈ నెల 12న బుద్ధ గయ మహాపాదయాత్ర లో భీమ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ శ్రీ చంద్రశేఖర్ ఆజాద్ రావన్ ఎంపీ నగీన పార్లమెంట్ పాల్గొంటారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా నుండి బౌద్ధులు అంబేద్కర్ వాదులు భీమ్ ఆర్మీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బౌద్ధ గయ చరిత్రలో పాల్గొని చరిత్ర విప్లవాన్ని ప్రజా విప్లవంగా మార్చాల్సిందిగా కోరుతున్నాం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి నరేష్, తెలంగాణ భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల అనిల్ చామనపల్లి చంద్రశేఖర్ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులను దేశం నుండి తరిమి వేయాలి

**సూర్యా వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం భారత దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వీర్నపల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో నీ ఆర్ ఐ శివకుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయలను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు గత నెల 22న కాశ్మీర్ లోని పహల్గమ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారు ఈ హేమమైనా చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుందన్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా విసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ అందరిని వెంటనే గుర్తించి తక్షణమే తమ దేశం పంపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మాదుగులు లింబాద్రి ,పోతరం నరేష్, బానోత్ శ్రీనివాస్, తిరుపతి, బానోత్ పెద్దరాజు, మామిండ్ల మోహన్ ,తౌటు రాజు, బోడ వెంకటేష్ ,చింతల ప్రశాంత్, బానోత్ సంతోష్ ,బోడ వెంకట్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ కుమార్ కుటుంబానికి రూ.82 లక్షలు నష్టపరిహారం

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో సోమవారం జరిగిన ప్రమాదం లో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు వికాస్ కుమార్ కుటుంబానికి రూ.82 లక్షల వరకు నష్ట పరిహారం చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. సోమవారం నుండి వివిధ కార్మిక సంఘాల నాయకులు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని సింగరేణి అధికారులు, పీసీ.పటేల్ కంపెనీ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురాగా ఎట్టకేలకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో మంగళవారం సాయంత్రం ఒప్పందం జరిగింది. పిసి.పటేల్ కంపెనీ రూ.42 లక్షలు, ఇన్సూరెన్స్ కింద సింగరేణి యాజమాన్యం భాద్యత తీసుకొని రూ.30 నుంచి రూ.40 లక్షల వరకు నష్ట పరిహారం ఇప్పించేందుకు అంగీకారం కుదిరింది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తర్వాత వికాస్ కుమార్ కుటుంబానికి అప్పజెప్పారు.

# పాకిస్తానీయులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్**

**సూర్య గంగాధర**

తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించినందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. గంగాధర మండల తహసీల్దార్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నా కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగొన్న విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చిల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో.జిల్లా కోశాధికారి వైదరామనుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుం నారాయణ, కోలా అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్,మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,వోడ్నాల రాజు,ఆకుల మనోహర్ సర్వ్ శ్రీనివాస్, అర్ష రాజు,దాసరి ఆంజనేయులు, శ్రీనివాస్,తాళ్ల రాజశేఖర్ , గాలి పెల్లి శ్రీనివాస్, పరశురాములు, గంట రమేష్, దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల్, ప్రశాంత్, చిందం ఆంజనేయులు, కట్ల శ్రీనివాస్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# మంథని పట్టణ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టిన కార్మికులు

**సూర్య మంథని**

ఆటో కార్మికుల హక్కుల సాధనకై ఆటో జేఏసీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తూ మంథనిలో అంబేద్కర్ చౌక్ నుండి పాత పెట్రోల్ బంక్ వరకు జేఏసీ ఆధ్వర్యంలో ఆటో రథయాత్ర చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జేఏసీ రాష్ట్రనాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీబస్సు పథకం వల్ల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు అధికారం చేజిక్కుకోవడానికి అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఉచిత ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం కలుగుతుందని భావించి,ఆటో రిక్షా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంవత్సరానికి ప్రతి ఒక్కరికి12,000 ఇస్తామని హామీ ఇచ్చి ఆ వాగ్దానాలన్నిటిని తుంగలో తొక్కిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకాన్ని అధికారికంగా ప్రారంభించిందని, ఈ పథకానికి మేము విరుద్ధం కాదన్నారు. కాకపోతే మహాలక్ష్మి పథకానికి ఎలాంటి నియమ,



నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని వేల కోట్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు.ఫ్రీ బస్సు పథకం పెట్టింది పేదల కోసమని పుట్టింటికి, దైవదర్శనాలకు ఉచితంగా వెళ్లి రావడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారన్నారు.కానీ ఈ పథకం ఎక్కువగా లబ్ది చేకూరేది ఆర్టీసీ బస్సుల్లో నిరంతరం ప్రయాణం చేసేది గవర్నమెంట్ ఉద్యోగులు, సరదాగా కాలక్షేపానికి తిరిగే మహాలక్ష్ములు ఎక్కువయ్యారని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలో ఎక్కే ప్రయాణికులే కరువయ్యారన్నారు. కొన్ని సంవత్సరాల నుండి ఆటోని జీవనాధారంగా ఎంచుకొని ఫైనాన్స్ కంపెనీలో లక్షలు పెట్టి ఆటోలు కొనుగోలు చేసి కిస్తీలు చెల్లించే స్తోమత లేక,పిల్లల చదువులకు ఫీజులు కట్టలేని స్థితికి వచ్చి ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.పూట గడవక మనోవేదనకు గురై ఇప్పటికీ 80 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వీడి ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పేదవానికి లబ్ది చేకూర్చే ఆశాజనకమైన కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో ఈ ఆటో డ్రైవర్ల సమస్య తీవ్రతరమయ్యే పరిస్థితి రాకముందే ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వము చొరవ చూపి మాకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి మంథని అశోక్,నియోజకవర్గ ఇన్చార్జ్ గడిపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంజర్ల రమేష్, ముఖ్య సలహాదారు రేపాక శంకర్, ప్రధాన కార్యదర్శి తుంగల రాజు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు ప్రభుత్వ విప్ కు వినతి పత్రం అందజేత

**సూర్య ధర్మారం**

స్వశక్తి మహిళా సంఘాల వివోఏ మహిళ పై లేని బదునం మోపి విధుల నుండి తొలగించి పది నెలలుగా తీర్మానం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, గ్రామంలో లేని అభియోగాలను ఎదుర్కోవలసి వస్తున్నందున ధర్మారం మండలంలో పలు అభివృద్ధి పనులకు హాజరైన మంత్రి సీతక్క ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇరువురికి సోమవారం నాడు వినతి పత్రం అందించిన మహిళా వి.ఓ.ఎ.వివరాల్లోకి వెళితే.. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గుండేటి నర్మద అనే మహిళ సంఘాలకు వి.ఓ.ఎ గా గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తరుణంలో వివో ఆర్థిక లావాదేవీలను గ్రామ సభలో అధికారుల సమక్షంలో సంఘాల మహిళలకు అన్నివిధాల లావాదేవీలను తెలిపి ఎలాంటి నిధులు దుర్వినియోగం జరగలేదని అధికారులు వివరించినప్పటికిని కావాలని విధుల నుండి తొలగించి పది నెలలు గడుస్తున్న తీర్మానం చేయకుండా లేని ఆరోపణలు బరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది, సెర్ప్ శాఖ పరంగా విధుల నుండి తొలగించిన తీర్మానం ఇప్పించగలరని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మరియు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందించి, పరిష్కారం చూపాలని వేడుకోగా సానుకూలంగా స్పందించటం జరిగిందని మహిళా వివోఏ తెలిపింది.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ అన్నారు. సోమవారం రాత్రి జూలపల్లి గ్రామంలో పోలీసు కళాబృందాలచే అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కళా ప్రదర్శనలో సాంఘిక దురాచారాలు, సైబర్ నేరాలు,షీ టీమ్స్ ఉపయోగం, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, డయల్-100, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై, షీ టీమ్స్, అభయ యాప్, వివిధ చట్టాల గురించి ఇతర రుగ్మతల పట్ల గ్రామీణ ప్రజలను చైతన్యం చేస్తూ ఆట,పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించడమైనది. అంతేకాకుండా ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి తెలిపినట్లయితే వెంటనే పరిష్కారం చేయుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీఎంగా పదోన్నతి పొందిన రఘుపతి కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్ డి) గా పదోన్నతి పొందిన గుంజపడుగు రఘుపతి ని భూపాల పల్లి జీఎం కార్యాలయం లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల మొక్కను అందచేశారు. ఆ తర్వాత భూపాలపల్లి ఏరియా లో వారు పని చేసిన కాలంలో వారితో ఉన్న అనుబంధాన్ని అధికారులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం కవీంద్ర, ఏజీఎం ఏజీఎం జ్యోతి, ఫైనాన్స్ డిజిఎం సి.జె.సురేఖ, ఇంచార్జి ఏరియా ఇంజనీర్ అరుణ్ ప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, వికెసి మేనేజర్ రామన్ పాఠక్, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ యూనియన్ కు నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని ఓపెన్ స్లాబ్ హాల్లో యూనియన్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆలయ ఉద్యోగుల యూనియన్ కు నూతన కార్యవర్గం ఏర్పాటుచేశారు. అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్, వి.వి రామ్ కిషన్ రావు, వాసాలమర్రి గోపి, పెంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్,కోశాధికారిగా గట్టు గౌతం,సహాయ కార్యదర్శులుగా పూజిత, సుశీల్, టి సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడుసు మహేష్, ప్రచార కార్యదర్శిగా సగ్గు దిలీప్, గౌరవ సలహాదారులుగా బ్రహ్మన్న గారి శ్రీనివాస్, వెల్డి సంతోష్, కే వెంకటయ్యలు కార్యవర్గ సభ్యులుగా ఎం వెంకటలక్ష్మి, గోపన్నగారి శివప్రసాద్, గూడూరి సందీప్, ఎస్ కుమార్, నరాల రాజు, నారవేణి రాజు, ఆరెల్లి రాకేష్, డి మమత, జె కిష్టయ్య గార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.నూతన కార్యవర్గానికి ఉద్యోగు లందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను సొంత సమస్యగా భావించి నెరవేర్చే దిశగా ఈ యూనియన్ పని చేస్తుందని, యూనియన్ కు ఉద్యోగులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి లక్ష విరాళం అందించిన పులి లత ఆంజనేయులు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం చిప్పకు ర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయానికి పులి లత- ఆంజనేయులు గౌడ్ దంపతులు ఒక లక్ష 116 రూపాయల విరాళం అందించారు. రేణుక ఎల్లమ్మ దీంతోపాటు దేవాలయానికి సంబంధించిన సింహద్వారా తలుపులకి అదనంగా మరో లక్ష రూపాయలని కూడా మేమే భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు కుల సంఘ సభ్యులు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్లతోపాటు పలువురు గ్రామస్తులు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న బడిబాట

**- వన్ పల్లిలో ఇంటింటికి తిరుగుతూ ఉపాధ్యాయుల ప్రచారం**

**- సానుకూలంగా స్పందిస్తున్న తల్లిదండ్రులు.**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యా యులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గూర్చి వివరిస్తూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్య మైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు సైతం సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం తీసుకొచ్చేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్జనపల్లి తండా ప్రధానోపాధ్యాయులు తిరుపతి జాదవ్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, సుల్తాన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ మండలం లో.. పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి, సిద్ధిపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. జూలపల్లి గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ కు ఇటీవలే బైక్ ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించారు. సిద్ధిపల్లె గ్రామానికి చెందిన నామని పెద్ద రాజేశం ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన గాండ్ల సదయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## పట్టణ ప్రముఖుల సమావేశం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో మంగళవారం సమా వేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణ, దేవస్థాన అభివృద్ధికి వ్యతిరేకం కాదని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యమాల కమిటీకి రాజన్న రక్షణ సమితి అని పేరు పెట్టారు. ఈ కమిటీ వేములవాడ పట్టణ ప్రముఖులు అందరు పాల్గొని ముందుకు నడుపుతారని అన్నారు. మే 7 వ తేదీన బుధవారం వేములవాడ పట్టణ పూర్తి బందుకు పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అన్ని కులాల ప్రతినిధులు, వ్యాపార వర్తక ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు సూచించిన అర్హులైన దరఖాస్తులు దారులను, ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అనర్హులకు తావు లేకుండా ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని చొప్పదండి, వేములవాడ, కోరుట్ల నియోజకవర్గం లో గల మండలాలలో గ్రామాల వారిగా ఇందిరమ్మ గృహాలలో అర్హత కలిగిన దరఖాస్తుదారులను గృహాల మంజూరి గురించి వెరిఫికేషన్ త్వరగా ఎంపిక చేయుటకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను సంబంధించి మండల అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ డి ఇ ఇ మండల విచారణ అధికారులు

# పంట మార్పిడి విధానం పాటించాలి

## - సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి
## - "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం కొత్తపల్లి మండలం బద్దిపల్లి రైతు వేదికలో మంగళవారం జరి గింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యూరియా విరివిగా వాడడం వల్ల భవిష్యత్ తరాలకు నేల పనికిరా కుండా పోయే అవకాశం ఉందని అన్నారు. వీలైనంత తక్కువగా రసాయనాలను వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వల్ల దిగుబ డిలో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని



తెలిపారు. దుక్కి దున్నడం నుండి పంట కోత వరకు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. నాసిరకం, ఎరువులు పురుగుమందులు వాడకం వల్ల రైతు నష్టపోయే అవకాశం ఉందని, డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రశీదు తీసుకోవా లని తెలిపారు. లాభాలు సాధించడంలో, నేల స్వభావాన్ని తిరిగి పొందడంలో పంట మార్పిడి విధానం ఉత్తమమైనదని అన్నారు. వరికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా చిరుధాన్యాలు, పండ్లు, పూల మొక్కలు, కూరగాయల పెంపకం వంటి వాటిని సాగు చేయాలని, తద్వారా అద నపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచిం చారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా విపరీతమైన కాలుష్యంతో పాటు వృక్ష సంపదకు వాటిల్లుతోందని వివరించారు. చెట్లను కాపాడా లన్నారు. అనంతరం సాగు విధానానికి అవలం బించవలసిన పద్ధతులపై కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, శాస్త్రవేత్తలు ఉషారాణి, మధుకర్ రావు, శ్రావణి, విద్యా భాస్కర్, మదన్మోహన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# పసుల వసంతకు ప్రభుత్వ రాయితీలు కల్పిస్తాం

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ - జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్
## - జిల్లా కలెక్టర్, ఎస్పీలతో వసంత విషయాన్ని చర్చించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య- కోరుట్ల**

చత్తీస్గడ్ కంకెర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియా కమిటీ మావోయిస్టు కార్యదర్శి గాంబల్ అలి యాస్ మమత అలియాస్ వసంతక్క అక్కడి సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ సమక్షంలో గత కొద్ది రోజుల క్రితం అక్కడి ప్రభుత్వ ప్రకటన మేరకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అక్కడ తనకు ఎలాంటి సంబంధాలు కానీ ఇల్లు కూడా లేక పోవడంతో చత్తీస్గడ్ కంకెర్ జిల్లా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ తన స్వస్థలం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ లో ఉంటున్న తన బంధువుల సమాచారం అందజేయగా వారు అక్కడి వెళ్లి ఎస్పీతో మాట్లాడి కోరుట్ల తీసుకు



రావడం జరిగింది ఇట్టి విషయాన్ని తన అక్క కుమారుడు పసుల కృష్ణ ప్రసాద్ ఇట్టి విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు ను ఆశ్రయించగా మంగ ళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమా ర్‌ల వద్దకు వసంతను తీసుకెళ్లి తన లొంగుబాటు గురించి వివరించి వసంత జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం గురించి చర్చించి తప్పకుం డా వసంత కు జీవనోపాధి తన కుమార్తెకు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్,బిజిల రాజరెడ్డి,పసుల కృష్ణ ప్రసాద్, పేట భాస్కర్, జిందం లక్ష్మీ నారాయణ, జెట్టి లక్ష్మణ్,దర్శనాల రాజు, వసంత కుటుంబ సభ్యులు వుయ్యాల నర్సయ్య,శోభన్, పసుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడే పోరాటాలు జరుగుతాయి

## - చాడ వెంకటరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత కమ్యూనిస్టు పార్టీ 16వ మహాసభ సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ కార్మిక భవనంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి హాజరయ్యారు.సిపిఐ పార్టీ 16వ మహాసభ సిరిసిల్లలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాల యంలో సీనియర్ మహిళా నాయకురాలు శాంతాబాయి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ మధ్యకాలంలో పార్టీ చేస్తున్న ప్రజాపోరాటాలపై అచంచలమైన విశ్వాసంతో సిపిఎం పార్టీకి సంబంధించిన కొంతమంది ప్రధానంగా ఎలిగేటి రాజశేఖర్,షకీల్,ఎనిమిది



మంది సిపిఎం పార్టీ కార్యకర్తలు సిపిఐ పార్టీలో వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చేరారు.తదనంతరం మూడు సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీలో పనిచేసి అమరులైన వారికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కార్మికుల హక్కులు కాలా రాస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభు త్వం తుంగల తొక్కి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు న్నారు.ఎర్రజెండా పోరాట ఫలితం గానే కార్మికులు తమ కుటుంబాలను వెలదీసుకోస్తు న్నారని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని బండి సంజయ్ మాట్లాడడం సరైనది కాదని ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడే పోరాటాలు ఉంటాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, కార్యవర్గ సభ్యులు కడారి రాములు,మీసం లక్ష్మణ్,అనసూర్య,కూర రాకేష్,మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అశోక చక్ర అవార్డు ఆసక్తి, అర్హత గల పోలీసులు దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

స్వాతంత్ర దినోత్సవం 2025 నాడు సాహసోపేతంగా ప్రజలను కాపాడిన పోలీసులకు కేంద్ర హోం శాఖ అందించే అశోక చక్ర అవార్డు కోసం ఆసక్తి అర్హత గల పోలీసులు దరఖాస్తుల సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల ప్రాణాల రక్షణలో సాహసోపేతంగా వ్యవహరించిన పోలీసు అధికారులకు కేంద్ర హోంశాఖ అవార్డులు అందిస్తుందని అన్నారు. ప్రజల ప్రాణాల



రక్షణలో తన ప్రాణాలు పణంగాపెట్టి అమరులు అయిన వారికి అశోక చక్ర, ప్రస్ఫుటమైన శౌర్యం ప్రదర్శించిన వారికి కీర్తి చక్ర, శౌర్యం ప్రదర్శించిన సిబ్బందికి శౌర్య చక్ర అవార్డులు ప్రధానించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సిరిసిల్ల ఎస్పీకు తమ దరఖాస్తులు నిర్ణీత నమూనాలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు ధైర్య సాహసాల వివరాలు పూర్తిగా తెలియజేయా లని, జూలై 2024 నుంచి జనవరి 2025 మధ్యలో జరిగిన సంఘటన అయి ఉండాలని, ఫోటోగ్రాఫర్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జూనియర్ మైనింగ్ ఆఫీసర్ల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణిలో పలువురు ఓవర్ మెన్‌లు జూనియర్ మైనింగ్ ఆఫీసర్లుగా ఎంపికయ్యారు. సిహెచ్.ఆంజనేయులు (భూపాల పల్లి), అనుముల సురేష్(జిడికె-1 ఇంక్లైన్), వద్లూరి కరుణాకర్(ఆర్ కె న్యూ టెక్), కె.రాజేశ్వర్ రావు(పద్మావతిఖని), మహేశుని వెంకటేశం (జీడీకే ఓసీపీ-2), ఆర్.అశోక్ కుమార్(కోయగూడెం ఓసీపీ-2), ఆర్.సత్య నారాయణ రెడ్డి(జీడీకే-11 ఇంక్లైన్), జంగా కొమురారెడ్డి(అడ్రియాల గని), వి.వెంకటనరసింహారావు(జిడికె-1 సిహెచ్ పి), డి.రాజ్ కుమార్(శ్రీరాం పూర్), మల్లం తిరుపతి(జీడీకే-2, 2ఎ గని), దాసి రవి(శ్రీరాంపూర్), మంచికట్ల సత్యనారాయణ(జీడీకే-2,2 ఏ), దూస రవీందర్(జీడీకే ఓసీపీ-1)లు మెరిట్ లిస్ట్‌లో ఎంపికయ్యారు.

# దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తానీలను పంపించి వేయాలి

**సూర్య, హుజూరాబాద్**



మనదేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాని దేశీయులను వెంటనే వారి దేశం పంపించి వేయాలని కోరుతూ మంగళవారం హుజూరాబాద్ తహ శీల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ దేశస్థులను వెంటనే వారి దేశానికి పంపించి వేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ యుద్ధం కొరకు ఏ నిర్ణయం తీసుకుంటారో అనే భయంతో పాకిస్తాన్ వనికి పోతుందన్నారు. ఈ దేశంలో ఉంటూ పాకిస్తాన్ మీద ప్రేమను చూపిస్తున్న పాకిస్తాన్ ప్రేమికులు ఎవరున్నా ఈ దేశం నుండి వెళ్లిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, నల్లాని నరేందర్ రావు, శశిధర్, సబ్బని రమేష్, వాసు, రాజశేఖర్, రాజు, గంట సంపత్, అయిలయ్య, వెంకటేష్, దేవేంద్ర, భాస్కర్ యాదవ్, వెంకటేశ్వర్లు,రాజిరెడ్డి, పల్లె వీరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ తెలంగాణ యాష్ పాండ్ సమీపంలో ప్లాంటేషన్ డ్రైవ్

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి రామగుండం ఎన్టీపీసీ కి చెందిన తెలంగాణ ప్రాజెక్ట్ కు సంబంధించిన యాష్ పాండ్ సమీపంలో ప్లాంటేషన్ డ్రైవ్ ను మంగళవారం అధికారులు నిర్వహించారు. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ఈ ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల ద్వారా వెలువడే కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యావరణ సమతుల్యతను మెరుగుపరచడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొక్కల పెంపకం కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని, అడవుల పెంపకం, పవర్ ప్లాంట్ల చుట్టూ కార్బన్ సింక్‌ల సృష్టిపై దృష్టి సారించినట్లు వివరించారు. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డిసిఎల్) సహకారంతో తెలంగాణ ప్లాంట్ యాష్ పాండ్ సమీపంలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కోసం ల్యాండ్ లెవలింగ్, సైట్ రెడినెస్‌ను చేపట్టడం జరిగిందని తెలిపారు. జిప్సం, ఎరువును ఉపయోగించి మంచి ఎర్త్ లేయరింగ్, మట్టి కండిషనింగ్ ద్వారా ప్లాంటేషన్ కోసం భూమిని సిద్ధం చేశామని, 33 ఎకరాల్లో వివిధ రకాల స్థానిక జాతులకు చెందిన 33,000 మొక్కలు నాటేందుకు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థకు బాధ్యతలు అప్పగించినట్లు ప్రాజెక్ట్ హెడ్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జీఎంలు ఎ.కె. త్రిపాఠి, ముకుల్ రాయ్, కె.సి. సింఘా రాయ్, హెచ్ఆర్ విభాగం ఉన్నతాధికారి బిజోయ్ కుమార్ సిక్దర్ తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందుతునికి జైలు శిక్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దొంగతనం కేసులో నిందితుడికి పది నెలల నాలుగు రోజుల జైలు శిక్ష తో పాటు నాలుగు వేల రూపాయల జరిమానా విధిస్తూ పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి మంజుల మంగళవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే 2024 సంవత్సరంలో పెద్దపెల్లి పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన రెండు దొంగతనం కేసుల్లో ఖమ్మం కు చెందిన గుర్రం వెంకటేశ్వరరావుపై నేరం నిరూపణ కావడంతో శిక్షను ఖరారు చేశారు.